తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక

తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :214 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 17 ఆదివారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

శిరోమణి అకాలీదళ్ అధ్యక్ష పదవికి

సుఖ్‌బీర్ సింగ్ బాదల్ రాజీనామా

చండీగఢ్ నవంబర్ 16తెలుగు వెలుగు:

ంశిరోమణి అకాలీదళ్ అధ్యక్ష పదవికి సుఖ్‌బీర్ సింగ్ బాదల్ (62) శనివారం రాజీనామా చేశారు. ఈ విషయాన్ని పంజాబ్ మాజీ విద్యాశాఖ మంత్రి దల్జిత్ ఎస్ చీమా ట్వీట్ చేశారు. కొత్త అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమం చేసేందుకు ఎస్ఎడి అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఈరోజు పార్టీ వర్కింగ్ కమిటీకి తన రాజీనామాను సమర్పించినట్లు చీమా ట్వీట్ చేశారు. ఇటీవల సిక్కు మత పెద్దలు సుఖ్‌బీర్‌ను టంకయ్యగా డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. ఆ కేసులో ఆయనకు శిక్ష పడాల్సి ఉంది. సిక్కు మత సూత్రాలను ఉల్లంఘించిన వారిని టంకయ్యగా పేర్కొంటారు. ఆ కేసులో దోషిగా తేలిస్తే, ఆ మత ఆచారం ప్రకారం శిక్ష వేస్తారు.

వివరాలు 2లో

విద్యార్థులు చనిపోతున్నా

పట్టించుకోరా?

రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం

ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, నవంబర్ 16తెలుగు వెలుగు:

ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు.

వివరాలు 2లో

మూసీ బాధితులకు

బిజెపి అండ

బాధితులతో కలసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్16తెలుగు వెలుగు:

మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో వారితో కలిసి నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు.

కిషన్ రెడ్డి

తెలంగాన బిడ్డేనా?

డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది

మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు

వరంగల్,నవంబర్16తెలుగు వెలుగు:

కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు.

వివరాలు 2లో

ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు

కాలరాసారు

శిండే.. అజిత్ పవార్ లు గుజరాత్ గులాంలుగా మారారు

తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం

ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

చంద్రాపూర్,నవంబర్ 16తెలుగు వెలుగు:

శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే%ొ% అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ొ% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది.

వివరాలు 2లో

కోడ్ ఉల్లంఘనలపై నడ్డా, ఖర్గేలకు

ఈసీ లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 16తెలుగు వెలుగు:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో ప్రచార వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భాజపా, కాంగ్రెస్ నేతలు ఇటీవల ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఈసీ.. ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గేలకు వేర్వేరుగా లేఖలు రాసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఇటీవల కమలదళం ఫిర్యాదు చేసింది. మరోవైపు.. కేంద్ర మంత్రి అమిత్ షా కూడా ఇదే తప్పిదానికి పాల్పడ్డారంటూ హస్తం పార్టీ సైతం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే తమ నేతలపై వచ్చిన ఫిర్యాదులపై ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట కల్లా అధికారిక వివరణ ఇవ్వాలని ఇరుపార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. సంబంధిత ఫిర్యాదులనూ రెండు పక్షాలకు చేరవేసింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ప్రస్తావించింది.

వివరాలు 2లో

బిజెపి ప్రతిష్టకు కీలకంగా

రెండు రాష్ట్రాలు

జార్ఖండ్, మహారాష్ట్రలో గెపు కోసం అష్టకష్టాలు

అతిరథ మహారథులంతా ప్రచారంలో నిమగ్నం

న్యూఢిల్లీ,నవంబర్16తెలుగు వెలుగు:

జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బిజెపి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో విజయం కోసం అతిరథ మహారథులు ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌థాన్,యోగి ఆదిత్యనాథ్ తదితరులంతా రంగంలోకి దిగారు. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా ఎన్‌డిఎకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదే అన్న ధీమాలో బిజెపి ఉంది.

వివరాలు 2లో

ఓవైసీ బ్రదర్స్ పై ఈసీకి ఫిర్యాదు!

రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారంటూ ఫిర్యాదు

హైదరాబాద్, నవంబర్ 16తెలుగు వెలుగు:

ప్రజల మధ్య కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఆయన సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీలపై చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, ముంబై పోలీసు కమిషనర్ లకు శివసేన లేఖ రాసింది.

వివరాలు 2లో

హత్య, దోపిడీ కేసులో మాజీ సీఎంను ఎందుకు

ప్రశ్నించకూడదు

చెన్నై,నవంబర్ 16 తెలుగు వెలుగు:

కొడనాడు హత్య, దోపిడీ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామిని ఎందుకు విచారించకూడదని మద్రాసు హైకోర్టు ప్రశ్నించింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత విశ్రాంతి తీసుకొనేందుకు వెళ్లే నీలగిరి జిల్లా కొడనాడు ఎస్టేట్‌లో 2017 ఏప్రిల్ 23వ తేది ఓం బహదూర్ అనే వాచ్‌మాన్ హత్యకు గురయ్యాడు. అలాగే, ఎస్టేల్‌లో పలు పత్రాలు దోపిడీకి గురయ్యాయని సోలూర్‌మఠం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నీలగిరి సెషన్స్ కోర్టులో ప్రస్తుతం కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి, మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి, శశికళ, ఇళవరసి, సుధాకరన్, నీలగిరి మాజీ కలెక్టర్ శంకర్, మాజీ ఎంపీ మురలి రమ్య, అన్నాడీఎంకే నేత సజీవన్, ఎస్టేట్ మేనేజర్ రాజన్, సునీల్ తదితరులను విచారించేందుకు అనుమతి కోరుతూ

వివరాలు 2లో

మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

ఇక్కడ సొమ్మంత ఢిల్లీకి దోచిపెడుతున్న సీఎం రేవంత్

తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి

హైదరాబాద్, నవంబర్ 16 తెలుగు వెలుగు:

హైదరాబాద్ : మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపాదకీయం

ఢిల్లీ కాలుష్యంపై కొండంత
నిర్లక్ష్యం

ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచిం చడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే

ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది. దీనికి శాశ్వత, ఖచ్చితమైన పరిష్కారం దక్కాలంటే కఠిన నిర్ణయాలు అవసరం

బిజెపి ప్రతిష్టకు కీలకంగా
రెండు రాష్ట్రాలు

నవంబర్ చివరి వారంలో పార్లమెంట్ సమావేశాలకు ముందే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. జమిలి ఎన్నికల గురించి పట్టుదలగాఉన్న బిజెపికి ఈ గెలుపు అనివార్యం. ఎన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే అంతగా అనుకూలం కాలగలదు. అందుకే సర్వశక్తులు ఒడ్డుతోంది. గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ఒక అజేయ శక్తిగా ఎదిగింది. అయినా కాంగ్రెస్ ముక్త భార్త అంతగా పనిచేయలేదు. కాంగ్రెస్ పడిలేచిన తరంగంలా దూసుకుని వస్తోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో విపక్ష స్థానం దక్కించుకుంది. దీంతో రాహుత్ ఛరిష్మా కొంత పెరిగింది. అయితే బిజెపి ప్రజల పరంగా ఇప్లవాత్మనిర్ణయాలు తీసుకోవడం లేదు. పెరుగుతున్న ధరలు, జిఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి కల్పన, బ్యాంక్వడ్డీలు, బంగారం ధలు వంటివన్నీ ప్రజలను కుంగదీస్తున్నాయి. దీంతో బిజెపి తాను ఎంతో చేశానని చెప్పుకున్న ప్రజలకు ఎక్కడం లేదు. అందుకే ఎన్నికల్లో ఘన విజయవాలు దక్కడం లేదు. పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భారీ కుంభకోణాలు జరిగాయి.అవినీతి రహిత స్వచ్ఛమైన పాలన, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బిజెపిని తిరిగి గెలిపించాలని బిజెపి నేతలు పదేపదే కోరుతున్నారు. ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలోనూ, రాష్టాల్లోను ప్రతి రోజూ ఒకరిద్దరు చొప్పున బిజెపిలో చేరుతున్నారు. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని పిలుపునిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. సిద్ధాంతాలను వల్లె వేసే వామపక్షాలు ఇతరుల దయాదాక్షి ణ్యాలకోసం అర్రులు చాచడంతో అవి దిగజారిపోయాయి. సీతారం ఏచూరి మరణం కూడా లెఫ్టార్టీల ఉనికికి దెబ్బ. ఈ క్రమంలో జమిలి ఎన్నికల ద్వారా బిజెపి తన పట్టును నిలుపుకోవాలని చూస్తోంది. ఇప్పటికే జమిలిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివేదిక సమర్పించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై అటోఇటో తేలనుంది. మరోవైపు బిజెపికి వ్యతిరేకంగా ఇండియాకూటమి కూడా గట్టిగానే ప్రచారం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని ఇండియా కూటమినేతలు అన్నారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ వస్తున్న కూటమని గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

హత్య, దోపిడీ కేసులో మాజీ సీఎంను ఎందుకు
ప్రశ్నించకూడదు

మొదటిపేజీ తరువాయి

ఈ కేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న దీపు, సదీశన్, సంతోష్ సామి తదితరులు నీలగిరి కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ విచారించిన కోర్టు, ఎస్టేట్ మేనేజర్ నటరాజన్‌ను మాత్రమే విచారించేందుకు అనుమతిస్తూ, మిగిలిన వారిని విచారించాలనే పిటిషన్‌ను గత ఏప్రిల్‌లో తోసిపుచ్చింది.ఈ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ దీపు, సదీశన్, సంతోష్ సామి మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌లో... ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి ప్రమేయంపై సయాన్ మాట్లాడిన నేపథ్యంలో, దాని తీవ్రత పరిశీలించడంలో నీలగిరి కోర్టు విఫలమైందన్నారు. జయలలిత మృతి అనంతరం శశికళ, ఇళవరసి నియంత్రణలో కొడనాడు ఎస్టేట్ ఉందన్నారు. అందువల్ల, చోరీ సమయంలో తప్పిపోయిన వస్తువుల గురించి వారికి తెలుస్తుందని, విచారణ బృందం బహిరంగ విచారణ చేయకుండానే ప్రధాన నిందితులను వదిలేసిందని, అందువల్ల నీలగిరి కోర్టు ఉత్తర్వులు కొట్టివేసి, జాబితా నుంచి తొలగించిన వారిని విచారించేందుకు అనుమతించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి వేల్‌మురుగన్ ఈ పిటిషన్ శుక్రవారం విచారించిన సందర్భంగా ఇప్పుడు సీఎంగా లేని పళనిస్వామిని విపక్షాల సాక్షిగా ఎందుకు విచారించకూడదని ప్రశ్నిస్తూ, తేది ప్రకటించకుండా తీర్పు వాయిదావేశారు.

ఓవైసీ బ్రదర్స్ పై
ఈసీకి ఫిర్యాదు!

మొదటిపేజీ తరువాయి

ఇటీవల షోలాపూర్ లో జరిగిన ఓ బహిరంగ సభలో వీరు ఇచ్చిన ప్రసంగాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆరోపించింది. ఈ మేరకు శివసేన సోషల్ మీడియా ఇంఛార్జ్ రహూల్ కనాల్ పోల్ ప్యానెల్ రాసిన లేఖలో ఓవైసీ సోదరులు తమ ప్రసంగాల ద్వారా రాష్ట్రంలోని వివిధ వర్గాల వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. ఓవైసీ సోదరుల ప్రసంగంలో ప్రజాశాంతికి భంగం కలిగించే ప్రకటనలు ఉన్నాయని తెలిపారు. మతం ప్రాతిపదికన శత్రుత్వం, మతాల మధ్య విభజను సృష్టించడం లాంటివి ఉన్నాయని పేర్కొన్నారు. మత సామరస్యానికి విఘాతం కలిగించడం, సమాజంలో అశాంతి సృష్టించడం లక్ష్యంగా ఓవైసీ సోదరుల ప్రసంగం ఉందని, వారి ప్రసంగంలో నేరపూరిత కంటెంట్ స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. వారి ఉద్వేగభరితమైన ప్రసంగాల వల్ల ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఓవైసీ సోదరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఓవైసీ బ్రదర్స్ ప్రసంగం వీడియో ఆధారంగా సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేయాలని పోలీసులను కోరారు. చర్యలు తీసుకుంటేనే మరోసారి ఇలాంటివి జరగకుండా ఉంటాయని అధికారులకు తెలిపారు.

ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు
కాలరాసారు

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్దరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

దర్శన్ బెయిల్ రద్దుకు పిటిషన్‌కు
ప్రభుత్వం ఒకే..?

బెంగళూరు, నవంబర్ 16 తెలుగు వెలుగు:

చిత్రదుర్గ రేణుకాస్వామి హత్యకేసులో ఏ2గా ఉన్న నటుడు దర్శన్ బెయిల్ ఆదేశాలను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు ప్రభుత్వం సమ్మతించింది. హత్యకేసులో రిమాండు ఖైదీగా బళ్ళారి జైలులో ఉంటూ దర్శన్ వెన్నునొప్పి చికిత్స కోసం మధ్యంతర బెయిల్ పొందారు. హైకోర్టు ఆరు వారాల పాటు బెయిల్ మంజూరు చేసింది. ఈలోగా విచారణ అధికారులు బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుపై హోంశాఖకు విన్నవించారు. అందుకు అనుగుణంగానే హోంశాఖ సమ్మతి తెలిపింది. ఈమేరకు శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ దయానంద్ మీడియాతో మాట్లాడుతూ హోంశాఖ అనుమతులు ఇచ్చిన మేరకు త్వరలోనే సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ రద్దు కోరుతూ దాఖలు చేస్తామన్నారు.

విద్యార్థులు చనిపోతున్నా
పట్టించుకోరా?

మొదటిపేజీ తరువాయి

ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు.అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

కోడ్ ఉల్లంఘనలపై నడ్డా, ఖర్గేలకు
ఈసీ లేఖ

మొదటిపేజీ తరువాయి

జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఇతరులకు ఆదర్శంగా మెలగాలని, సమాజంలో సున్నితమైన కూర్పును పాడుచేయొద్దని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింది. తమ మాటలు, ప్రస్తావనల్లో సంయమనం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా అగ్రనేతలపైనే ఉందని పేర్కొంది. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి గుర్తుచేసింది. ఇదిలా ఉండగా.. ఝార్ఖండ్‌లో ఇప్పటికే ఒకదశ ఎన్నికలు ముగిశాయి. ఈ నెల 20న ఝార్ఖండ్ రెండోదశతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

శిరోమణి అకాలీదళ్ అధ్యక్ష పదవికి
సుఖ్‌బీర్ సింగ్ బాదల్ రాజీనామా

మొదటిపేజీ తరువాయి

తన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసినందుకు.. పదవీకాలం మొత్తం హృదయపూర్వక మద్దతు, సహకారాన్ని అందించినందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. తదుపరి కార్యాచరణపై చండీగఢ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అకాలీదళ్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ భుందార్ వర్కింగ్ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇదిలా ఉంటే.. అకాలీదళ్ అధ్యక్ష, ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సమావేశానికి డిసెంబర్ 14న ఎన్నికలు జరగనున్నాయి.

మూసీ మే లూటో
ఢిల్లీ మే బాటో

మొదటిపేజీ తరువాయి

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా?

మొదటిపేజీ తరువాయి

కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

హుస్నాబాద్ కల్లు గీతా కార్మికులకు కాటమయ్య

రక్షణ కవచాలు పంపిణీ:

మంత్రి పొన్నం ప్రభాకర్..

తాటి చెట్టు ఎక్కే ప్రతి వ్యక్తికి ఈ కిట్ ఇస్తాం..పొన్నం....

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కాటమయ్య రక్షక కవచముల పంపిణీ..ముఖ్య అతిథిగా హాజరై రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,కౌన్సిలర్లు , డిపివో,ఆర్డీవో ,బీసీ సంక్షేమ అధికారి , ఇతర అధికారులు , ముఖ్య నేతలు హాజరయ్యారు,మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..ఐఐటి ఇంజనీర్లు దీని మీద పరిశోధన చేశారు..తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికులు చనిపోతున్నారని ఈ కాటమయ్య కిట్ తయారు చేశారు..ఈ కిట్ ను ప్రాణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయాం స్వయంగా ఆయనే అబ్దుల్లాపూర్ మెట్ లో ఈ కీట్ల పంపిణీ కార్యక్రమంలో ఎలా పని చేస్తుందని అక్కడే తాటి చెట్లు ఎక్కి దీనిని ముఖ్యమంత్రి కి వివరించారు..తాటి చెట్టు ఎక్కే ప్రతి వ్యక్తికి ఈ కిట్ ఇస్తాం..క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చే దగ్గర ఎక్కడ జాప్యం జరగకూడదు..ప్రభుత్వం తో పాటు శాసన సభ్యుని నిధులు ,పార్లమెంటు సభ్యుని నిధులు కూడా వెచ్చించి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాం..వృత్తిలో ఉన్న వారికి రక్షించుకోవడంతో పాటు భవిష్యత్ లో పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారు ఉన్నత శిఖరాలు పొందేలా కష్టపడాలి.తాటి చెట్లు ఎత్తు తక్కువ ఉండేలా కూడా శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయి.రోడ్ల మీద వేరే చెట్లు పెడితే ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యమంత్రి గారు కలెక్టర్ల కన్ఫేర్న్స్ లో చర్చించారు..50 శాతం చెట్లు తాటి ఈత చెట్లను కాలువలు, రోడ్ల పక్కన ,చెరువుల గట్ల పైన ఇవి నాటాలి.ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటాలి..ప్రభుత్వ స్థలాల్లో ,కాలువల్లో గట్ల పైన తాటి ,ఈత వనాలను నాటాలి.మీకు స్థలం ఉంటే మీకు బోర్లు వేపిస్తా చెట్లను నాటి కాపాడుకోవాలి..బోర్ వేసే ప్రతిపాదన ఇవ్వండి వెంటనే వెపిస్త..ఎక్స్ గ్రెషియ పాత బకాయిలు విడుదలయ్యేలా చూస్తా..మిగిలిన వారికి కూడా త్వరలోనే కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తాం..గీతా కార్మికులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తాం..కాటమయ్య రక్షణ కవచం మన కుటుంబాలకు రక్షణ..ట్రైనర్ చెప్పినవి పాటించాలి... ప్రమాదం జరగకుండా ఎలా ఉపయోగించాలి అని వాటిని ఇప్పటికే శిక్షణ తీసుకున్నారు..దానిని జాగ్రత్తగా వాడుకోవాలి.. ప్రమాదాలు జరిగిన గీతా కార్మికులు చనిపోకుండా ఇది ఉపయోగపడుతుంది..ఆర్థిక ఇబ్బందులూ ఉన్నాయి మార్చ్ తరువాత గీతా కార్మికులకు మోపెడ్ లు ఇస్తాం..

గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు.

56 కేంద్రాలలో 26 వేలా 415 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు

17న 2 సెషన్స్, 18న ఉదయం గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

జిల్లాలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఈ మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో-ఆర్డినేటర్లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో-ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ప్రిస్కింగ్ సిబ్బందినీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు, పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 26 వేలా 415 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం 56 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30

గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలకు వెంటనే వాటర్ కనెక్షన్స్ ఇవ్వాలి

రోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆర్‌డబ్ల్యూఎస్(రూరల్ వాటర్ సప్లై) ఇంజనీర్లతో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ శనివారం రివ్యూ చేశారు. ఎస్ఈ రఘువీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు(ఈఈ) విజయ లక్ష్మి, నాగభూషణం, సంపత్, పాషా, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలకు వెంటనే వాటర్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ విద్యా సంస్థలో ప్రస్తుతం ఉన్న వాటర్ కనెక్షన్స్ సరిపోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని తక్షణమే అదనపు కనెక్షన్స్ ఇవ్వాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ పనితీరుపై మంత్రి ఆరా తీశారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్, వాటర్ సప్లై చేయిన్‌కు సంబంధించి రిపేర్లను, ఎప్పటికప్పుడు చేయించాలన్నారు. వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రణాళిక ప్రకారం నడుచుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్‌కు సంబంధించిన పెండింగ్ బిల్స్ సమస్యను అధికారులు మంత్రి దృష్టికి రావడంతో, మంత్రి ఈ విషయంపై కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి బిల్లులు వెంటనే విడుదల చేయాలని సూచించారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ప్రతి నెలా చెల్లించాలని, వారిని ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు మంత్రి సూచించారు. సంబంధిత మ్యాన్ పవర్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించాలని, రెగ్యులర్‌గా వేతనాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరులో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పరిశీలనకు వస్తానని అధికారులకు మంత్రి తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లా విద్యుత్ ఉద్యోగుల విరాళం

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 16

గోలేటి : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటిలో టీజీఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఆదేశాల మేరకు ఉద్యోగులు వెల్ఫేర్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ప్రతి నెల ఉద్యోగులు వారి జీతాల ద్వారా విరాళాలను సేకరించి ఈ ట్రస్ట్ ద్వారా అనాథాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు, స్వచ్ఛంద సంస్థలకు విరాళాలను అందించనున్నారు. ఈ నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లా విద్యుత్ ఉద్యోగులు శనివారం రెబ్బెన మండలం గోలేటి టౌన్షిప్ లోని న్యూ రెయిన్బో ఓల్డ్ ఏజ్ హోమ్ వెల్ఫేర్ సొసైటీ వారికి రూ.20 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్ శేష రావు, ఏవో దేవిదాస్ , డీఈ జీవరత్నం , ఫెరోజ్ ఖాన్ ఏడీఈ ,ఏఈ ఇమ్రాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు ఇచ్చిన మాట విఫలమయింది

శేర్లింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు

ఉదయం 11 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో.. కే చందు యాదవ్ అధ్యక్షతన. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శేర్లింగంపల్లి మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు శేరిలింగంపల్లిలో ఇల్లు లేని నిరుపేదలు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి 1200 మంది. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అప్లికేషన్లు చేసుకున్నారు. వారికి ఇండ్లు వచ్చేవరకు పోరాడుతామని అన్నారు. నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి సొంతింటి కలలను నెరవేర్చే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు పోరాటాలూ చేస్తా ఉంటాం....రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం. వచ్చే స్థానిక కార్పొరేటర్ ఎలక్షన్ లో. పది కార్పొరేటర్ స్థానాల్లో పోటీ చేస్తామని అన్నారు.సిపిఐ నాయకులు సిద్ధంగా ఉండాలని చెప్పారు.స్థానిక కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న. ఏకైక పార్టీ . భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి. సెలబ్రేషన్ జరుపుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటస్వామి.. కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

తెలుగు వెలుగు నవంబర్ 16 ఆసిఫాబాద్ జిల్లా

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. మ్యాథ్స్ బోధించే ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని ఆదేశించారు.

గృహ గ్యాస్ సిలిండర్ వినియోగంపై అవగాహన కార్యక్రమం

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

రోజున తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో హిందుస్థాన్ పెట్రోలియం(%న్యూ%) కంపెనీ ఆధ్వర్యంలో ఇంటిలో ఉపయోగించే గ్యాస్ సిలిండర్ వినియోగంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన కంపెనీ ప్రతినిధులు.అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ మధ్యకాలంలో గ్యాస్ వినియోగంపై అవగాహన లేని కారణంగా ప్రజలు కొన్ని అగ్ని ప్రమాద సంఘటనలకు గురి కావడం జరిగింది.అలాగే హిందూస్తాన్ పెట్రోలియం గ్యాస్ కంపెనీ అధికారులు గ్యాస్ వినియోగించిన పై మెలకువలు నేర్పారు.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో పాటు హిందుస్థాన్ పెట్రోలియం(%న్యూ%) గ్యాస్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు....

ఆ గైడ్ లైన్స్ మార్చండి..

తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుంది..

గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

తెలుగు వెలుగు ప్రతినిధి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు...ఈసందర్భంగా ఆయన బీఆర్ ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ మళ్లీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు.. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని రాయల పేర్కొన్నారు.. వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని రాయల నాగేశ్వరరావు తెలిపారు.. కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25 నుంచి 40 లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు.. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు.. దొడ్డు రకం వరి సాగు 41 లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని ఆయన చెప్పారు.. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు.. 7411 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.. అధికారం కోల్పోయిన అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.. అన్ని గ్రామ పంచాయతీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం..కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారమే మేము ధాన్యం కొనాలి.. మీకు రైతుల మీద ప్రేమ ఉంటే గైడ్ లైన్స్ మార్చండని ఆయన అన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం నిలువ చేసేందుకు రాష్ట్రంలోని గిడ్డంగుల సంస్థ గోదాములను సిద్ధం చేశామని రాయల తెలిపారు. కృత్రిమ ఆందోళనతో సునకాసందం పొందడం సరికాదు రైతులను ఇబ్బంది పెట్టే రాజకీయ క్రీడను పార్టీలో మానుకోవాలి అని రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు కామేపల్లి సోసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్,%ఱత్బఎ% జిల్లా అధ్యక్షులు కోత్తా సీతారాములు,యస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు బోడ్డు బోందయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గౌస్ తదితరులు పాల్గొన్నారు..

హంగర్ బన్ కేఫ్ ను ప్రారంభించిన...

డా.కవ్వంపల్లి,పురుమల్ల శ్రీనివాస్

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లోని రామకృష్ణ కాలనీలో గల సుభాష్ నగర్ లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన హంగర్ బన్ కేఫ్ ని కరీంనగర్ జిల్లా మనకొండూర్ శాసనసభ్యులు,డా.కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ప్రారంభించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,..కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి భవాని నవంబర్16

బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించే ప్రజాయాత్ర లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ జిల్లా మొత్తం ప్రజాయాత్ర నిర్వహించి ప్రజలకు అండగా బీజేపీ ప్రజాయాత్ర నిర్వహిస్తుంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నప్పటికి తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికీ న్యాయం చేయలేక పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో విద్యార్థులు నిరుద్యోగులు, మహిళలు రైతులు అందరు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు...

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పటి వరకు 50%కూడా రుణమాఫీ చెయ్యలేదని అన్నారు, యాత్ర నిర్వహించే సమయంలో వారందరి వివరాలు కూడా సేకరించి వారిని ఎదుకునేల పోరాటం చేసేందుకు బీజేపీ సిద్ధంగా వుందని అలాగే మహిళలకు మహాలక్ష్మి పతకం ద్వారా 2500ఇస్తా అని చెప్పి మోసం చేశారు అని అలాగే నిరుద్యోగులకు లక్షా ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటి వరకు వాటి ఉసే లేదన్నారు.అలాగే విద్యార్థులకు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ అని చెప్పి కనీసం ప్రస్తుతం వున్న విద్యా సంస్థలను కాడుకునే ప్రయత్నం కూడా చేయకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని ఈ అన్ని సమస్యలను ఎండగడుతూ అలాగే జిల్లా కేంద్రంలో ప్రజలు పడుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ ప్రజాయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు

జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్

పంచాయితీలకు నిధులు, విధులు, అధికారాలు ఇవ్వాలి! - రాజేంద్రప్రసాద్ డిమాండ్.

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ సమావేశాలు ఈరోజు ఉదయం ఖమ్మం నగరంలో కోణార్క్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు శ్రీ పుసులూరి నరేందర్ అధ్యక్షతన ప్రారంభమైనవి.ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయఅధ్యక్షులువై.వి.బి.రాజేంద్రప్రసాద్లి , తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి హాజరయ్యి ప్రసంగించినారు. ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు శ్రీ వైవిబి రాజేంద్రప్రసాద్ ప్రారంభోపన్యాసం చేస్తూ "గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ రాజ్యాంగం ప్రకారం ఇవ్వవలసిన నిధులు విధులు అధికారాలు తక్షణమే ఇవ్వాలని" రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేసినారు. ఇంకా భారత రాజ్యాంగంలో పేర్కొన్న 73,74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 %+%, 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలను పంచాయతీలకు తక్షణమే బదిలీ చేయాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసినారు. "చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన నిధులు, విధులు, అధికారాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు గ్రామపంచాయతీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని" రాజేంద్రప్రసాద్ విమర్శించినారు. గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం పంచాయతీరాజ్ సంస్థల మనుగడ కోసం సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు ఏకమై ప్రజాస్వామ్య బద్ధంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని" రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చినారు.సమావేశాలకు అధ్యక్షత వహించిన తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు పుసులూరి నరేందర్ ప్రసంగిస్తూ "భారతదేశంలోని 2లక్షల 30 వేల గ్రామాల, 90 కోట్ల గ్రామీణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ ఛాంబర్ ని దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ విస్తరింపజేసి ఐక్య ఉద్యమాలు చేయవలసిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందని, అందుకోసం ఆంధ్ర, తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ నాయకులు దేశవ్యాప్తంగా పర్యటించి కృషి చేయాలని" పిలుపునిచ్చినారు.పిదప తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ "భారతదేశం ఆత్మ గ్రామాలలో ఉందని మహాత్మా గాంధీ చెప్పారని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధన కోసం అందరం చిత్తశుద్ధితో కృషి చేయాలని, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ప్రజలకు న్యాయం జరుగుతుందని" సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చినారు. ఈ సమావేశంలో ఆం. ప్ర. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ఆంధ్ర ,తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ల ప్రధాన కార్యదర్శులు బిరు ప్రతాపరెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ్, ఉపాధ్యక్షులు బి అశోక్ రావు, ఏ.రామకృష్ణ, ఎట్కు వినోదరాజు, వి.ముత్యలరావు, ఏస్.సుబ్బరామయ్య, కార్యదర్శులు ఏస్.శ్రీశైలం, సిహెచ్ ధనుంజయ్ యాదవ్ మొ,, లగు వారు ప్రసంగించినారు. సమావేశానికి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు నాయకులు పెద్ద ఎత్తున హాజరైనారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారు.

జమ్మికుంట ఎక్సైజ్ ఎస్సై సౌమ్య..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు..కార్యక్రమంలో జమ్మికుంట ఎక్సైజ్ ఎస్సై సౌమ్య మాట్లాడుతూ...విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడటం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని,ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటానని తెలిపారు..యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు...కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ సౌమ్య, కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ గారు, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ,సతీష్ అగ్నిమాపక సిబ్బంది, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

డీసీసీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కుటుంబాలకు వెలిచాల రాజేందర్ రావు పరామర్శ

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు కే హనుమంతరావు అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శనివారం పరామర్శించారు. కరీంనగర్ లోని హనుమంతరావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. హనుమంతరావు మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హనుమంతరావు డీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎంతో మంచి పేరు సంపాదించారని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు పట్ల ఆయన ఎంతో అభిమానం చూపించేవారని గుర్తు చేశారు..అలాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ లో సీనియర్ జర్నలిస్టు, వీ6 వెలుగు నెట్వర్క్ ఇన్చార్జి, బ్యూరో చీఫ్ చిల్ల మల్లేశంను వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. మల్లేశం తండ్రి లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాజేందర్ రావు అల్గునూర్ లోని వారి నివాసానికి వెళ్లి చిల్ల మల్లేశంను పరామర్శించారు. లక్ష్మయ్య మృతి గల కారణాలను మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మయ్య మృతదేహం వద్ద వెలిచాల రాజేందర్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు నివాళులర్పించారు. రాజేందర్ రావ్ వెంట కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గోపు మల్లారెడ్డి, కాల్వ మల్లేశం, కంది లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

17న (ఆదివారం) పాల్వంచ విచ్చేయుచున్న %జుఇ%.రాష్ట్ర పబ్లిక్ %డ% హెల్త్ డైరెక్టర్ డా.గడల.శ్రీనివాసరావు పర్యటనను జయప్రదం చేయండి:-

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ సభ్యులుమన డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మరియు %జుఇ% తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ %డ% హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్, డా.గడల.శ్రీనివాసరావు 17న ఆదివారం రోజున పాల్వాంచలో ఏర్పాటు చేసిన వనభోజన సమాహారా మహోత్సవం నకుహాజరుఅవుతున్నారు.డా.జి.యస్.ఆర్.ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించి, మన ప్రాంతంలో ప్రజలందరికి ట్రస్ట్ సేవలు అందించి, ప్రజల హృదయాలను గెలిచి,ప్రజలమన్ననలు పొంది,వారి నాలుకల్లో చిరస్థాయిగా నిలిచిన డా.గడల.శ్రీనివాసరావు పర్యటనను డా.జి.యస్.ఆర్.అభిమానులు, శ్రేయోభిలాషులు, ముఖ్యులు, మేధావులు మరియు ట్రస్ట్ సభ్యులు విజయవంతం చేయాలని కోరుతూ.....

దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న

డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు..

తెలుగు వెలుగు ప్రతినిధి

ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామంలో రావూరి జమలయ్య గారి దశ దిన కర్మ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..



నిజాంపేటలో కొనసాగుతున్న కుల గణన సర్వే

తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డివిజన్

సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో నాగ్దర్ గ్రామం లొ సమగ్ర కుటుంబ సర్వే ఎన్యుమరేటర్లు ఇంటింటా తిరిగి సర్వే చేపట్టారు. విద్యా, వైద్యం, రాజకీయ కులం, తదితర అంశాలపై వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, %ఎష్ట%.రామ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చాకలి అడివప్ప, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



హుజురాబాద్ లో దివ్యాంగులకు స్వయం ఉపాధి ఉచిత శిక్షణ.

యూత్ 4 జాబ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షతన నిర్వహణ కిట్ల పంపిణీ..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రం విద్యానగర్ లో యూత్ 4 జాబ్స్ స్వచ్ఛంద సంస్థ వారి గ్రాస్ రూట్ అకాడమీ ద్వారా దివ్యాంగులకు స్వయం ఉపాధి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శనివారం రోజున ఉ.10 గంటల నిర్వహించారు....పి.డబ్లు.డి.వో. సరస్వతి హాజరు అయ్యారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ సంస్థ దివ్యాంగుల కోసం, వారికి ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే సదుద్దేశంతో ఉచిత శిక్షణను అందించి స్వయం ఉపాధి కల్పనలో కిరాణా, జిరాక్స్ మిషన్, కుట్టు మిషన్ లు ఉచితంగా అందించి, ఉద్యోగ శిక్షణ అనంతరం ఉద్యోగాలను కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి హుజురాబాద్, జమ్మికుంట, శంకరపట్నం, ఇల్లంతకుంట మండలలకు చెందిన దివ్యాంగులను శిక్షణకై ఆహ్వానిస్తుంది. శిక్షణ పొందిన దివ్యాంగులకు ఈ సంవత్సరానికి గాను 51 కిట్లను పంపిణీ చేశారు.

కాంగ్రెస్ లో పలువురు బీఆర్ఎస్ నేతల చేరిక

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ నగరానికి చెందిన పలువురు బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ మజీద్ అలీ, నాయకులు షేక్ గౌస్, ఎండీ హుస్సేన్, షకీల్, ఎండీ అయూబ్, ఇషాక్, షబ్బీర్, రహీం, కరీం. జునైద్, సలీం, ఖలీం, ఎండీ షాహబాజ్, ఫిరోజ్, అబ్దుల్ బారీ, అజ్మత్, ఆదిల్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు జాప ప్రశాంత్ రెడ్డి, మాచర్ల ఆంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ జట్టుకు నంబర్ వన్ జట్టుగా పేరు తీసుకురావాలి..

క్రీడాకారులకు అన్ని విధాలా అండగా ఉంటా ..

జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు

అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ కోచింగ్ పరిశీలన

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ నంబర్ వన్ జట్టుగా పేరు తీసుకురావాలని కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కబడ్డీ క్రీడాకారులకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని పేర్కొన్నారు.శనివారం ఉదయం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ కోచింగ్ ను వెలిచాల రాజేందర్ రావు పరిశీలించారు. క్రీడాకారులతో మాట్లాడారు. సౌకర్యాల కల్పన, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కబడ్డీ మ్యాట్, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు రాజేందర్ రావు కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కబడ్డీ మ్యాట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇండోర్ స్టేడియం గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టుకు క్రీడాకారులందరూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ కనబరుస్తూ రాష్ట్రంలోనే కరీంనగర్ జట్టుకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా కష్టపడాలని పేర్కొన్నారు. ఇటీవల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఖమ్మం లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు మూడోస్థానం సాధించడం పట్ల రాజేందర్ రావు క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు నంబర్ వన్ గా నిలిచేలా క్రీడాకారులంతా కృషి చేయాలని సూచించారు. కబడ్డీ క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏ ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రాజేందర్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్నేని సంపత్ రావు,

మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లను సన్మానం...

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ జిల్లాజమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నూతన వైస్ చైర్మన్ డైరెక్టర్లను శాలువాతో సన్మానం చేసి స్వీట్స్ తినిపించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గం రామారావు ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను రైతులకు అందేలా కృషి చేయాలని నూతన కమిటీకి ఆయన సూచించారు.రైతులకు వ్యాపారులకు హమాలీలకు వారధిలా పనిచేస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం మీరంతా అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీ కష్ట కాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుంది అనడానికి మార్కెట్ కమిటీ నిదర్శనమని అన్నారు. రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్, నాయకత్వంలో మనమంతా పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి ,సునీల్ ,సూర్య, శ్రీపతి రెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్, సదానందం, రషీద్, శ్యాం కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగస్తులు ఏకతాటిపై ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలి :

సంగారెడ్డి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జావిద్ అలీ

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా తెలంగాణ జయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జావీద్ అలీ హాజరై సభను నిర్వహించారు. ఆయన ఉద్యోగుల సమస్యలపై తన దృష్టిని సారించి, సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు తమ తమ సమస్యలను వివరించారు.ఉద్యోగుల విన్నపాలను ఆలకించిన జావీద్ అలీ , వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చి, "సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు ఐక్యతగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని అందరూ కలిసి పనిచేసినప్పుడే సమస్యల పరిష్కారానికి గట్టి భరోసా ఉంటుంది" అని పేర్కొన్నారు.సమావేశంలో ఉద్యోగుల సమస్యలైన పదోన్నతులు, పదవీవిరమణ పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై చర్చ జరిగింది. ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని నేతలు కోరారు.ఈ సమావేశంలో టిఎన్జీవో కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీకాంత్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ్ రెడ్డి, ఇంటర్మీడియట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ఆరిఫ్, సందీప్, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీజీపీఏ స్టేట్ సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ డి.ఎస్ నందం ఘనంగా జన్మదిన వేడుకలు..

శుభాకాంక్షలు తెలిపిన - టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రభు..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

టీజీపీఏ స్టేట్ సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ దాసారపు సదానందం (డి ఎస్ నందం) జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట పట్టణంలో టి జి పి రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు ఆధ్వర్యంలో 38వ జన్మదిన వేడుకలను పూల మాల వేసి శాలువతో సత్కరించి బర్త్డే కేకలు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ డిఎస్ నందం గత పది సంవత్సరాలుగా సామాజిక ఉద్యమాలలే కాకుండా స్వేరోస్, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ లో సుదీర్ఘంగా పనిచేస్తూ తన సేవలను గురుకులాలకు ఈ సమాజానికి అందించారని అన్నారు. తన సేవలను గుర్తించిన టిజిపిఏ వ్యవస్థాపకులు మోత్కూరు యాదయ్య స్టేట్ సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ గా నియమించినప్పటి నుండి సంఘానికి రాష్ట్ర కమిటీకి తన పాత్ర కీలకమని కొనియాడారు. తను,తన కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ సమాజానికి మరింతగా పనిచేయాలని కోరారు.

ఆల్ ఇండియా తెలంగాణ బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా: అందే వెంకటేశ్వరరావు నియామకం

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

ఆల్ ఇండియా తెలంగాణ బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణము షెడ్యూల్డ్ కులానికి చెందిన ప్రముఖ న్యాయవాది అందే వెంకటేశ్వరరావుని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆల్ ఇండియా బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ సంక్షేమ సంఘం, శాశ్వత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ నియామక పత్రాలు అందజేశారు. జ్యోతిరావు పూలే ఆశయాలు, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, కొమరం భీమ్ ఆశయాలు మరియు డా? అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలకు సేవ చేస్తారని భావిస్తూ వెంకటేశ్వరరావును నియమించినట్లు ఆల్ ఇండియా తెలంగాణ బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విజయ భాస్కర్ పేర్కొన్నారు. కాగా వెంకటేశ్వరరావు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఇష్టంగా చదివితేనే విద్యలో రాణింపు.

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

విద్యార్థులు ఇష్టంగా చదివినప్పుడే చదువుల్లో రాణించగలుగుతారని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మింగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అంతే కాకుండా విద్యార్థులకు పాఠాలు కూడా బోధించారు.అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థలనుద్దేశించి మాట్లాడుతూ ఇష్టంగా చదివే విద్యార్థులు మాత్రమే చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి కనబర్చాలన్నారు. చాలా మంది విద్యార్థులు గణితంపై ఆసక్తిని కనబర్చరని, అలాంటి వారిలో ఇష్టం పెంచేందుకే ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. తాను కూడా సర్కార్ బడిలోనే చదివానన్నారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు టి. శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కుమార్,ఎస్.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

భవాని మాత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము వార్షికోత్సవంలో పాల్గొన్నా

డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 16

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం లక్ష్మణ్ నాయక్ తాండ లో దుర్గాభవాని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం వార్షికోత్సవ పూజలో పాల్గొని కొబ్బరి కాయ కొట్టి పూజలో పాల్గొని తాండ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం తాండ వాసులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారిని గజమాలతో సత్కరించారు. వారితోపాటు మండలం నాయకులు మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి.రవీందర్ నాయక్. సంజీవ్ పాటిల్ మాజీ సర్పంచ్.నర్సింగ్ నాయక్.తాండ వాసులు పెద్దలు .తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 16

నారాయణఖేడ్ మండలం పోతన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఉప్పరి నాగన్న మరణించిన విషయం తెలుసుకొని వారి అంత్యక్రియలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, తాజా మాజీ సర్పంచ్ కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ సాగర్ తదితరులు ఉన్నారు.

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో 108 అంబులెన్స్ కార్యాలయానికి స్థలం కేటాయింపు.....

అన్నపురెడ్డిపల్లి :నవంబర్ 16 (తెలుగు వెలుగు ప్రతినిధి)

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరసా వెంకట్ చొరవతో అత్యవసర సమయంలో సేవలందిస్తున్నటువంటి 108 (సంజీవని) అంబులెన్స్ కు శాశ్వతంగా అన్నపురెడ్డిపల్లి లో గల ట్రైబల్ హాస్టల్ దారిలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఈరోజు స్థానిక ఎమ్మార్వో , అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సమక్షంలో కేటాయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు 108 సిబ్బంది కనపర్తి కళాధర్ ,పరాంకుశం రాజా మరియుఅన్ని ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో, జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకొని శనివారం శంకరపట్నం మండల కేంద్రంలో టిపిసిసి సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాత్రికేయుల సమక్షంలో కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..నిష్పక్షపాతంగా కథనాలు రాసే పత్రికలు ఎల్లప్పుడూ వర్ధిల్లుతాయని పేర్కొన్నారు..ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉంటూ పలు సమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అన్నారు.... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,దుర్గపు తిరుపతి,మహమ్మద్ షారుక్, జనగాం రాజయ్య,భూమా ప్రవీణ్ మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పై విచారణ.

హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జి.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మున్సిపల్ పరిధిలోని పద్మశాలి వాడ మరియు నగురం గ్రామాలలో కులం పేరుతో దూషించినట్లు బాధితులు స్థానిక జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దీనిపై స్పందించిన హుజురాబాద్ ఎసిపి సి.హెచ్.శ్రీనివాస్ జి శనివారం రోజున విచారణ చేపట్టారు.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజితను తన ఇంటి పక్కన నివాసం ఉంటున్న మడిపల్లి అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా శనివారం ఎసిపి విచారణ చేపట్టారు.అలాగే జమ్మికుంట మండలంలోని వావిలాల ఆవాస ప్రాంతంలో గల "నగురం" గ్రామంలో కవ్వంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని అదే గ్రామానికి చెందిన పాషికంటి రాణి-తిరుపతి ల పై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా శనివారం క్షేత్రస్థాయిలో హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జి విచారణ చేపట్టారు.ఈ విచారణలో జమ్మికుంట (టౌన్) సి.ఐ.వరంగంటి రవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాతశాల ప్రిన్సిపాల్ ని కేటేకర్ ని, సస్పెండ్ చేయాలి

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

పాఠశాలలో విద్యార్థులు చనిపోతుంటే పట్టించుకోని ప్రభుత్వం ప్రజాసంఘాల ఆందోళనతో దిగివచ్చిన అధికారులుచనిపోయిన కుటుంబాన్ని ఆదుకుంటాం ఆర్డీవో రవీందర్ రెడ్డి హామీకొత్లాపూర్ గ్రామపంచాయతీలోని పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఈరోజు ఉదయం ఆకస్మికంగా చనిపోవడం జరిగింది చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి దగ్గర అందోళన నిర్వహించడం జరిగింది చనిపోయిన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి హామీతో ఆందోళన విరమించడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి, కెవిపి జిల్లా కార్యదర్శి అశోక్, బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ వేణుగోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ , సిపిఐ నాయకులు,తాజా దిన్, రెహ్మాన్ మాట్లాడుతూలి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చనిపోయిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకోవాలని ఆదుకోకుంటే ప్రభుత్వం ప్రభుత్వం పైన పోరాటం నిర్వహిస్తామని అన్నారు ఇప్పటికే జిల్లాలోనే అనేక మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చనిపోతున్న పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు దాదాపు 6 గంటల పాటు ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర అందోళన నిర్వహించడంతో అధికారులు దిగివచ్చి చనిపోయిన కుటుంబానికి అన్ని విధాలు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రెండు లక్షల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు దాన సంస్కరణలకు 50వేల రూపాయలు ఇవ్వడం జరిగింది జిల్లాలోని ఇలాంటి ఘటనలో జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు విద్యార్థులకు రక్షణ కల్పించకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో రక్షణ లేకుండా పోయిందని అన్నారు చనిపోయిన విద్యార్థిని పరామర్శించకుండా కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వివరించిందని అన్నారు ప్రభుత్వ

స్పందించి జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ని ఉద్యోగం నుంచి తొలగించాలని వాళ్లు డిమాండ్ చేశారు కే టేకెన్ కూడా ఉద్యోగం నుండి తొలగించాలని వాళ్లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సమస్య పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారుఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

జాబ్ కొట్టిన అన్నదమ్ములు

తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డివిజన్

నిజాంపేట మండలం నాగర్ గ్రామానికి చెందిన సంతీష్ రెడ్డి, సంపత్ రెడ్డి తాజాగా వెల్లడైన గ్రూప్- 4 ఫలితాల్లో జాబ్ కోట్టారు. గ్రూప్ - 4 లో ప్రతిభ కనబరిచి పాలిటెక్నిక్ సంపత్ రెడ్డి, హెచ్ఎండిఏ జూనియర్ అకౌంటెంట్ సతీష్ రెడ్డిలు ఎంపికయ్యారు. మండల జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శిగా సతీష్ రెడ్డి, విధులు నిర్వహిస్తున్నారు. స్నేహితులు బంధువులు అభినందిస్తున్నారు.

ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి.

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి.

జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి.

పి వై ఎల్ - పి ఓ డబ్ల్యు డిమాండ్.

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పి ఓ డబ్ల్యు పి వై ఎల్ జిల్లా కార్యదర్శిలు ఆవుల మంగతాయి ఎన్ వి రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్స్ పోస్టులు భర్తీ చేయాలి హాస్పిటల్స్ అన్నిరకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి జిల్లా హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి. ప్రాథమిక, ఏరియా హాస్పిటల్స్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ పి వై ఎల్ నగర కార్యదర్శి మక్కా రవీందర్ నాయకులు అశోక్ అరుణ సోని పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు చెల్లించాలి - స్కాలర్ షిప్

20 వేలకు పెంచాలని ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి - సదాశివపేట)

ఇక విద్యార్థుల తరుపున ఉద్యమమే - బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం, సాయి భాషా, పట్నంమాణిక్యం ఫౌండేషన్ సభ్యులు,విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ బీసీ విద్యార్థి సంఘం , పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు,ఉంటుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష అన్నారు., పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ

సదాశివపేట ఎంఆర్ఓ, ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు, లిప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చెప్పారు. మూసీ ప్రక్షాళనకు కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే రూ.7 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో స్కాలర్షిప్ రూ. 20 వేలు ఇస్తున్నారు అలాగే కర్ణాటక రాష్ట్రంలో రూ.15 వేలు ఇస్తున్నారు... ధనిక రాష్ట్రం అని చెప్పుకునే మన రాష్ట్రంలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు రూ.20 వేల స్కాలర్షిప్ పెంచాలని ప్రభుత్వాన్ని సాయి బాషా, పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్య పరిష్కరించడానికి ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సాయిభాష , పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు ప్రదీప్ గౌడ్, మహేష్ యాదవ్,శ్రీ వర్ధన్ గౌడ్, శ్రీకాంత్, రోహిత్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు

ప్రైవేటు విద్య సంస్థల సమస్యల పరిష్కారానికి కృషి

- ఉద్యోగ రూపకల్పనలో పెద్దన్న పాత్ర పోషిస్తా
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి
- సిద్దిపేట దుబ్బాక నియోజకవర్గాల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిపేర్కొన్నారు... శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాల,కళాశాలలను సందర్శించి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగాకృషి చేస్తానని పేర్కొన్నారు .. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో విఎన్ఆర్ %వ%- క్లాసెస్ ధ్వారా ఆన్ లైన్ లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందని.. ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ...రానున్న రోజుల్లో గ్రంథాలయాల్లో,బీసీ స్టడీ సర్కిల్ లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు..ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనం తో పాటు,, మహిళలకు, పురుషులకు వేర్వేరు రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టో లో పెట్టు కున్నట్లు వెల్లడించారు..ఓటు నమోదు చేసుకొని వారి కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని . ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. .తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి ..క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది..తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నామని స్పష్టం చేసారు... గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంట్ చేతికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరకపోయారని వారి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ

తీసుకుంటానని నరేందర్ రెడ్డి ప్రకటించారు. డిగ్రీ, పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు. బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని వెల్లడించారు.. నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని... నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు..నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణా లో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చేలా చొర వ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలోనియామక నా మైన ఉద్యోగులు కోరుకుంటున్న ఓ పి ఎస్ పథకానికి కార్యాచరణ రూపొందించేలా కృషి చేస్తానని తెలిపారు..విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే ధృడసంకల్పంతో ఎ మ్మె ల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

ఈనెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్ల జిల్లా పర్యటన అడ్డుకుంటాం

తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల తాజా మాజీ సర్పంచులు అందరూ కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న, సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిన నేటికి సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం,శాంతియుతంగా చేస్తున్నటువంటి మా సర్పంచుల ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చులకనగా చూస్తూ, సర్పంచులపై కక్ష్య సాధింపు చేస్తుంది. కాబట్టి ఉమ్మడి కరీంనగర్ సర్పంచులు అందరూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,ఈనెల 25వ తారీకు సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు .సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పర్యటించాలని, లేనిపక్షంలో

20వ తారీకు సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాజా మాజీ జేఏసీ సర్పంచులు అక్కెనపెల్లి కరుణాకర్, దుమ్మ అంజయ్య, పంజాల జగన్మోహన్ గౌడ్, శ్రీ మల్ల మేఘరాజ్, జోగు సాగర్, శ్రీనివాస్, గంప వెంకన్న, కే దామోదర్ రెడ్డి, గుంటుకు లచ్చన్న, లింగంపల్లి కరుణాకర్, మొగిలి సమ్మయ్య, లేచినేని నవీన్ రావు, రెడ్ల శ్రీనివాస్, వేముల దామోదర్, శ్రీనివాస్, గౌతం, ధర్మ రెడ్డి, మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తదితర సర్పంచులు పాల్గొన్నారు.....తాజా మాజీ సర్పంచుల జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి..

పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్...

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోజా గిరి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.. సనాతన ధర్మాన్ని మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన వివరించారు.. కార్తీక పౌర్ణమి విశిష్టత గురించి శివ కేశవులకు కార్తీకమాసం ఎంతో ప్రీతి ప్రాతమైనదని ఆయన వివరించారు.. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలి అన్నారు.. మాణిక్ ప్రభు మందిరంలో కార్తీక దీపోత్సవం ప్రత్యేకంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్.. పాఠశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్. క్రాంతి లాల్.. శిశు మందిర్ ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు.. పున్నయ్య.. రవి వర్మ.. బుగుడాల సాయిలు.. శ్రావణ్.. కలాలి రాజేశ్వరి .. ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీతారామారావు.. వీరప్ప సతీష్ గౌడ్ శైలేష్ ఆనంద్ కుమార్ అధిక సంఖ్యలో స్వయం సేవకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

హనుమాన్ నగర్ లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి - సదాశివపేట)

హనుమాన్ నగర్ లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ శనివారం నాడు సదాశివపేట పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ ఎనిమిదవ(8) వ వార్డ్ లో శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కన్య స్వామి డాకూరి శ్రీనివాస్ రెడ్డి నివాసం లో శ్రీ సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ అయ్యప్ప మహా పడిపూజకు శ్రీ హనుమాన్ నగర్ కాలనీవాసులతోపాటు ఆయా గ్రామాల అయ్యప్ప మాలదార స్వాములు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామికి అభిషేకాలు. ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సదశివపేట్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ,గురుస్వాములు, తదితరులు పాల్గొన్నారు

ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా నియమితులైన సదానందం గౌడ్ కు ఆత్మీయ సన్మానం

-శాలువాతో ఘనంగా సన్మానించిన బీసీ సంఘం నాయకులు

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 16)

హన్మకొండ డీఈఓ కార్యాలయం నందు వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా నియమితులైన అనగాని సదానందం గౌడ్ ను, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు శనివారం పుష్పగుచ్చం అందించి..శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోల ప్రతాప్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, బొమ్మగాని ఆదర్శ్, శనిగరపు సుమన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు !

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

తెలంగాణ అభివృద్ధి గురించి క్ష్ణేంద్రమంత్రి కిషన్ రెడ్డికి పట్టదని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి ఒంట్లో తెలంగాణ డీఎన్ఏ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు.వికారాబాద్ కలెక్టర్ దాడి అంశం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది. అధికార కాంగ్రెస్- విపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. కలెక్టర్‌పై దాడి, మూసి పునరావాసం అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ తేనె తుట్టేను కదిపినట్టయ్యింది. కేంద్రమంత్రి తీరును రాష్ట్ర మంత్రులు తప్పు పట్టారు. అసలు మీ స్టాండ్ ఏంటి.. కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు..కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు. పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు. ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆదేశాలతో కిషన్ రెడ్డి మూసి అంశం గురించి మాట్లాడారు. కిషన్ రెడ్డి మీ నిద్ర వీడండి. మూసీ కాలువ వాసన చూసిన తర్వాత అయినా నిజం మాట్లాడాలి. ఆ దేవుని సాక్షిగా వాస్తవాలు చెప్పాలి. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకొచ్చావా..? మీరు అసలు తెలంగాణ బిడ్డేనా.. మీరు ఒక్కసారి డీఎన్ఏ పరీక్ష చేసుకోండి. పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బిల్లు ఎలా పాస్ అయ్యిందో మీకు తెలుసా..? ఆ రోజులు మరచిపోయారా అని' మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు..రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును మీరు వ్యతిరేకిస్తున్నారా..? ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన అధికారులతో ప్రవర్తించేది అలాగేనా..? జిల్లా మేజిస్ట్రేట్ అయినా కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తారా..? ఆ దాడిని ఖండించని మీరు కేంద్రమంత్రిగా ఉండే అర్హత కోల్పోయారు. కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారు, చేయించిన వారిని వదిలే ప్రసక్తే లేదు. ఈ ఘటనపై మీ వైఖరి ఏంటో చెప్పాలి. మీ పార్టీ స్టాండ్ ఏంటో బహిరంగ పరచాలి. కేంద్రమంత్రిగా రాష్ట్రానికి ఏం చేశావ్. ఎంపీగా సికింద్రాబాద్‌కు ఏం చేశావ్. ఇదే అంశంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని' పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.

జవహర్ నవోదయ విద్యాలయ పేరెంట్స్ కమిటీ మెంబర్ గా కాయితి శంకర్

తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్

రాయికల్, నవంబర్ 16: చొప్పదండి నవోదయ విద్యాలయంలో శనివారం ప్రిన్సిపాల్ మంగతాయారు అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ మెంబర్ ఎన్నికలు నిర్వహించగా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పేరెంట్స్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఎన్నికైన శంకర్ ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పేరెంట్స్ అభినందించారు

కులగణన సర్వేకు అందరూ సహకరించండి

-సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 16)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కోరారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా తమ ఇంటివద్ద కుటుంబ వివరాలు నమోదు చేసిన ఆయన అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి సర్వే చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దన్నారు. విద్యావంతులు కూడా కొంతమంది సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమన్యాయం చేయడానికే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది

ఐఎన్ టి యు సి పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

కొల్కూరి నరసింహారెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 నవంబర్ 16

హత్య రాజకీయాలకు పాల్పడుతున్న మాజీ మంత్రి కేటీఆర్ జైల్లో లగచర్ల నిందితులను పరామర్శించడం హంతకుడే సంతాప సభ పెట్టినట్లుంది కేటీఆర్ కు చెల్లె కవితను పరామర్శించడానికి మాత్రం 2 నెలల సమయం పట్టింది. గత బి అర్ ఎస్ ప్రభుత్వంలో మల్లన సాగర్ ప్రాజెక్టులో ఇళ్ళు భూమి కొట్టుకుపోయి ఆత్మః హత్యలు చేసుకుంటే కేటిఆర్ , హరీష్ రావ్ ఎందుకు పోలేదు. రాజ్యాంగ బద్ధ మైన పదవిలో వుండి హత్య రాజకీయాలను ప్రోహతహిస్తున్న కేటీఆర్ ఎంఎల్ఏ పదవికి అనర్హుడు. స్పీకర్ కలుగ చేసుకొని ఎంఎల్ఏ పదవిలో నుండి కేటీఆర్ నీ తొలగించాలి అని వాపోయారు. తదనంతరం పటాన్ చేరు పట్టణం లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలబి షేకం చేసిన సంగారెడ్డి జిల్లా ఐఎన్ టి యు సి పటాన్ చేరు 113 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్కూరి నర్సింహ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి మతీన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆతిక్, నాయకులు యువరాజ్, సుధాకర్, రాజు, జ్యోతి, లక్ష్మి, అనసూయ, అక్షిత్ ,సతీష్, రాజేష్ ,శ్రీనివాస్, తదితరులు



సమగ్ర కుటుంబ సర్వే, గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

(అదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

సోమవారం గ్రూప్ 3 పరీక్ష, జిల్లాలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే – సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందనీ జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందనీ, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆ ప్రకటన లో తెలిపారు.



మంచిర్యాల జిల్లాలో గ్రూప్-3 రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపీఎస్

పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 16

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రేపు 17 వ తేది (ఆదివారం), 18 వ తేది (సోమవారం) రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-%×××% రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలో 38 సెంటర్లు, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో 10 సెంటర్ లు మొత్తం 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 15120 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని డీసీపీ పేర్కొన్నారు.

కరీంనగర్ రూరల్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం.

కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.

(తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 16)

కరీంనగర్ కమీషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నందు శనివారంనాడు కరీంనగర్ రూరల్ డివిజన్ కి చెందిన పోలీసు అధికారులతో డివిజన్ స్థాయి నేర సమీక్షా సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల యందు ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. వాహన తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ని ఉపయోగించాలన్నారు. దీని వలన పాత నేరస్థులు పట్టుబడుటకు వీలుంటుందన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా మరియు అవి పని చేసేలా చూసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఇతర అనేక అంశాలపై చర్చించారు.చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. భౌతిక నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో దృష్టి కేంద్రీకరించి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. మోసపూరిత నేరాలకు పాల్పడి నమోదైన కేసుల్లో గల నిందితులపై గౌరవ కోర్టుల్లో వెంట వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు..రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆక్సిడెంట్ జోన్ బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే రూరల్ డివిజన్ నందు గుర్తించిన ఆక్సిడెంట్ జోన్, బ్లాక్ స్పాట్ ల వివరాలు తెలుసుకున్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో సిబ్బందిని కేటాయించాలన్నారు. డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్.సి. మరియు ఎస్.టి. కేసులు, పోక్సో కేసులపై సమీక్షించారు.అక్రమ ఇసుక రవాణా , పి.డి.ఎస్. బియ్యం రవాణా , పేకాట వంటి వాటిని నివారించుటకు ఉక్కుపాదం మోపాలన్నారు. చాలా కాలం నుండి పెండింగ్ లో వున్న కేసుల వివరాలు వాటికి గల కారణాలు తెలుసుకుని వాటిని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో గల నాన్ బైలబుల్ వారెంట్స్ ని అమలు చేయాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు...ఏసీపీ లు శ్రీనివాస్, విజయ్ కుమార్, వెంకటరమణ, డివిజన్ కి చెందిన ఎస్.హెచ్.ఓ. అధికారులైన ఇన్స్పెక్టర్లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

పత్రికా స్వేచ్ఛను కాపాడడం అందరి బాధ్యత: శంకర్‌పల్లి జర్నలిస్టులు

శంకర్‌పల్లి: నవంబర్ 16: తెలుగు వెలుగు

పత్రికా స్వేచ్ఛను కాపాడడం అందరి బాధ్యత అని శంకర్‌పల్లి జర్నలిస్టులు అన్నారు. మున్సిపల్ పరిధిలో జర్నలిస్టులు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ నవంబర్ 16న జాతీయ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రోజు నుంచి జాతీయ పత్రికా దినోత్సవం పరిగణిస్తున్నామని చెప్పారు. మండల, మున్సిపల్ పరిధిలోని జర్నలిస్టులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో పత్రిక అంతర్భాగమన్నారు. దేశంలో పత్రిక స్వేచ్ఛ మనుగడకు ఆటంకం కలిగించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమ ఇసుక రవాణా దారులపై కేసు నమోదు.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలో గల కాకతీయ హై స్కూల్ వద్ద రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ల ను అదుపులోకి తీసికొని కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి తెలిపారు. ఇసుక ట్రాక్టర్ల యజమానులను, డ్రైవర్లను జమ్మికుంట బ్లూ కోర్ట్ సిబ్బంది పెట్రోలింగ్ తిరుగుతుండగా ట్రాక్టర్ల పేపర్లు చెక్ చేయగా పేపర్లు లేనందున విలాసాగర్ గ్రామానికి చెందిన 1.అంబాల రమేష్ (ఓనర్) మరియు వేల్పుల అనిల్ కుమార్ (డ్రైవర్) 2.కేశవ్ వేణి తిరుపతి (ఓనర్) మరియు సిరిసేటి అరవింద్ (డ్రైవర్) ఇరువురు విలాసాగర్ గ్రామస్తులు. వీరిపై ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు వెళ్ళడించారు.

సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 నవంబర్ 16

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 11'వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాలయాపన చేయకుండా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఇంజనీరింగ్ విభాగం ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ , స్థానిక మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యపై అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నాడు ఉదయం కొత్లాపూర్ లో గ్రామంలో ఉండే మహాత్మ జ్యోతిపూలే గురుకుల పాఠశాల హాస్టల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్వాతి వయస్సు(14) సంవత్సరాలు...శనివారం నాడు ఉదయం తన హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తన తోటి విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది సంగారెడ్డి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా...ఇట్టి విషయంపై సంగారెడ్డి రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం చేరవేశారు.సమాచారం అందుకున్న ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు తమ కూతురు ఆత్మహత్య చేసుకునే వ్యక్తి కాదు అని...అలాగే ఈ ఆత్మహత్యపై మాకు పలు రకాల అనుమానాలు వ్యక్తం ఉన్నాయి అని ఆత్మహత్య చేసుకున్న స్వాతి కుటుంబ సభ్యులు సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు స్వీకరించిన సంగారెడ్డి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాతో తెలిపారు

పాత్రికేయులు జీవన పోరు....

మీడియా రంగం ప్రస్తుత పరిస్థితులు.....

నవంబర్ 16, జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా

స్పెషల్ కథనం ఎండి. యూసుఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 16

నేటి డిజిటల్ యుగంలో మీడియా అంటే తెలియని వారు ఉండరు. ప్రతి రోజు ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు జరిగే ప్రతి ఘటన, సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రజలకి, ప్రజల నుండి, వివిధ ప్రాంతాల నుండి ప్రభుత్వాలకి చేరవేసే సాధనం మీడియా. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పత్రికలను చిన్న చూపు చూస్తున్న దుస్తితి. 1956 లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని సంప్రదాయంగా జరుపుకుంటాము.

భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. కానీ భారతదేశ కౌన్సిల్‌కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహిస్తారు. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినంగా మే 3వ తేదీని ప్రకటించడం జరిగింది. మీడియా ప్రజాస్వామ్య దేశానికి మూల స్తంభాలలో ఒకటిగా వ్యవహరిస్తుండగా, వివిధ మీడియా సంస్థల్లో (ప్రింట్ మరియు బ్రాడ్‌కాస్ట్) పనిచేసే జర్నలిస్టులు తమ నివేదికలు మరియు కథనాలు సమాజంలోని వివిధ కోణాలను ప్రతిబింబించే అద్దంలా పనిచేస్తాయి. నవంబర్ 16వ తేదీ పౌరుల పట్ల పత్రికా స్వేచ్ఛ, విధులు మరియు బాధ్యతలను చిత్రీకరిస్తుంది. దేశ ప్రధానితోపాటు, పలువురు నేతలు పత్రిక దినోత్సవం సందర్భంగా పత్రికా సంపాదకులకు, పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ అసువులు బాసిన సంపాదకులకు, విలేఖరులకు నివాళులర్పిస్తున్నారు. ఇటీవల కొవిడ్ మహమ్మారికి ఎంతో మంది పాత్రికేయులు బలయ్యారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి బారిన పడిన వారికి వైద్య సహాయం కల్పించడం, లాక్ డౌన్ సమయంలో పేదలకు ఆహారం, సామాజిక సహాయం కల్పించడంలోనూ పాత్రికేయులు ప్రముఖ పాత్ర వహించారు. వారు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వాలు గుర్తించకపోవడం బాధాకర విషయం.

ఎందుకు జరుపుకుంటారు

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వివిధ సెమినార్లు మరియు వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేసి, భారతీయ పత్రికలు ఎదుర్కొంటున్న బహుళ సమస్యలను లేవనెత్తుతుంది, అలాగే పౌరులకు వివిధ విషయాలపై మరింత అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తుంది. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) చట్టం, వివిధ రకాల సంక్షోభాలను ఎదుర్కొంటున్నప్పుడు మీడియా పాత్ర మరియు విధానం, భారతీయ పత్రికలు తమ ప్రాథమిక విధుల భావనను ప్రోత్సహించాల్సిన బాధ్యత వంటి అంశాలపై సెమినార్‌లు మరియు వర్క్‌షాప్‌లు నిర్వహించి, పౌరులు మరింత అవగాహన కలిగి ఉంటారు మరియు చివరకు, సంక్షోభ సమయాల్లో పౌరులకు సరైన చర్యలను తెలియజేస్తారు. ఈ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, ఈ వర్క్‌షాప్‌లు మరియు సెమినార్‌లు ప్రజాస్వామ్య దేశంలో ఒకటి లేదా రెండు రోజుల పాటు ఉచిత మరియు న్యాయమైన మీడియా యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నాయి. అదనంగా, మీడియా తన ఉద్దేశ్యం మరియు బాధ్యత గురించి స్పష్టమైన దృష్టిని కలిగి ఉండేలా పత్రిక దినోత్సవం నిర్వహిస్తారు.

మీడియా ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు

భారతీయ మీడియా అనేక సవాళ్లను ఎదుర్కోవలసి ఉంది మరియు ఇటీవలి సంవత్సరాలలో, ఈ సవాళ్లు వార్తల సరైన నియంత్రణపై భారీ నష్టాన్ని కలిగి ఉన్నాయి. పారదర్శకత లేకపోవడం, ధనవంతులచే లంచం పొందడం, ప్రధాన రాజకీయ ప్రభావం, మీడియా ఉద్యోగులకు ప్రాణహాని

మరియు ప్రధాన రాజకీయ పార్టీల నుండి ప్రత్యక్ష ప్రభావం వంటి సమస్యలు భారతీయ మీడియా కి సవాళ్లు గా మారాయి. ఈ సవాళ్లు పత్రికా వ్యవస్థ ఉనికికి గల కారణాన్ని ప్రశ్నిస్తున్నాయి, తద్వారా దేశ ప్రజాస్వామ్య నిర్మాణానికి భారీ ముప్పు.

రాజకీయ ప్రభావం

ప్రస్తుతం జర్నలిస్ట్ లపై రాజకీయ ప్రభావం విపరీతంగా పెరిగిపోయింది. ఎన్ని ప్రభుత్వాలు మారిన అప్పటి ప్రభుత్వ దోరణి మాత్రం మారకుండా అలానే ఉంది. ఏదైనా సమస్యలు గాని, అవినీతి మీద గానీ, సామాజిక విభిన్న రకాల వాటిపై మీడియా ప్రచురిస్తే వారికి వెనుక రాజకీయ బలం ఉన్నదనే దోరణి తో చాలా చోట్ల జర్నలిస్ట్ లపై దాడ%ొ

కాగజ్ నగర్ లో గ్రూప్-3 అభ్యర్థులకు పోలీసు వారి ఆధ్వర్యంలో ఉచిత ప్రయాణం

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 16

కాగజ్ నగర్: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో గ్రూప్ 3 పరీక్షలు రాయడానికి వస్తున్న అభ్యర్థులకు కాగజ్ నగర్ పోలీసులు ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేసినట్టు డి ఎస్పీ రామానుజం తెలిపారు. డి ఎస్పీ రామానుజం మాట్లాడుతూ, పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులను బస్టాండ్ నుండి సెంటర్ వరకు క్షేమంగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గంజాయితో పట్టుబడ్డ యువకులు: అరెస్టు చేసిన వీణవంక పోలీసులు.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16)

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం 2: 30 గంటల సమయంలో పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించిన గన్ముకుల గ్రామానికి చెందిన బొంగోని పవన్ సాయి (23), నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీనాథ్ (19) ను పట్టుకొని ప్రశ్నించగా. వారి బైక్లో 1. 135 కేజీ గ్రాముల గంజాయి పట్టు పడగా,వీణవంక పోలీసులు అదే సమయంలో వారిపై అధికారులకు సమాచారం అందిస్తూ, యువకులపై కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించారు.

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నార్తులకు అన్నదాన పంపిణీ కార్యక్రమం

బెల్లంపల్లి పట్టణంలోని పలుచోట్ల నిర్వహణ

తెలుగు వెలుగు నవంబర్ 16

ప్రజలను చైతన్యపరచడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయడంలో మీడియా ఎంతో కీలకమైనదని, సేవా సంస్థలు, ప్రజలకు చేసే సహాయ కార్యక్రమాలను సమాజానికి తెలిసేలా చూపిస్తుందని తెలియజేశారు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లిలో రైల్వే స్టేషన్, కాల్ టెక్స్, బజార్ ఏరియా ప్రాంతాలలో శనివారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు, మతిస్థిమితం లేనివారికి, యాచకులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం పంపిణీ చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పత్రికలతో ప్రజల్లో చైతన్యం.. సేవా దృక్పథం

వార్తా పత్రికలతో ప్రజల్లో చైతన్యం రావడంతో పాటు నలుగురికి మంచి చేయాలన్న సేవా దృక్పథం ఏర్పడుతుందని భాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. పత్రికలు లేని సమాజాన్ని ఊహించుకోలేమని... అలాంటి పత్రికలను, పత్రికా ప్రతినిధులను గౌరవించుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని పేర్కొన్నారు.

అన్నదానం చేద్దాం...

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ,సేవకులు గరిక ఈశ్వర్ కట్టా కార్తిక్,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

పేద విద్యార్థులకు చేయూత అభినందనీయం:

మండల విద్యాధికారిణి జెమిని..

తెలుగు వెలుగు ప్రతినిధి

స్వచ్ఛంద సంస్థలు,దాతలు పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి జెమిని అన్నారు. చింతల్ డివిజన్ నెహ్రూనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న(ఒంటరి పేద విద్యార్థులు(తల్లి/తండ్రుల) పదకొండు మందికి (పదో తరగతి విద్యార్థుల)పరీక్ష రుసుమును హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,మండల విద్యాధికారిణి జెమిని కి శనివారం పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో అందజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు పేదప్రజలకు,విద్యార్థులకు వృద్ధులకు,వికలాంగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగిస్తున్న హెల్పిగా హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ ను,దాత సయ్యద్ సాజిత్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్ట్ టు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిది రవి నాయక్,సామజిక వేత్త మధుబాబు చికిలే, ఉపాధ్యాయులు శ్రీశైలం,పద్మ ప్రియ,రాజమణి,జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు..

టిటిడి బోర్డు సభ్యులు కృష్ణమూర్తి యాదవ్ కు ఘన సన్మానం..

తెలుగు వెలుగు ప్రతినిధి

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి యాదవ్ ని హైదరాబాదులో ఉన్న మిత్ర బృందం శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు ఏం గోపాల్ యాదవ్, యాదవ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్ ,తెలంగాణ ఉద్యోగ సంఘం అధ్యక్షులు డాక్టర్ మార్గం రమేష్ ,జూలూరి గౌరీ శంకర్ , హనుమాన్ కేసరి గౌడ్. ఎం వి ఎస్ నికేతన్ కుమార్ యాదవ్, నోబుల్ సురేష్ యాదవ్. వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద నగర్ డివిజన్ లో ప్రజా సమస్యలపై జోనల్ కమిషనర్ను కలిసిన గోపాల్ రావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల రామారావు నగర్ కాలనీలో రోడ్ నెంబర్ వన్ నాలా పక్కన ప్రహరీ గోడ కూలి పై సంవత్సరం కావస్తుందనీ అయినా ప్రవారీ కూడా నిర్మించకపోవడంతో పాములు జెర్రులు తేలులు క్రిమి కీటకాలు రోడ్డుపైకి వచ్చి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయ నీ పేర్కొన్నారు. అలాగే రామారావు నగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో రాత్రిపూట స్ట్రీట్ లైట్లు గెలవక ఆరు నెలల కాలం గడిచిన లైట్లు వేయకపోవడంతో పలువురు తాగుబోతులు చీకటిలో మద్యం సేవించి ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారనీ తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాలరావు డివిజన్ బిజెపి అధ్యక్షులు డి నర్సింగరావుతో కలిసి కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా అపూర్వచోహాన్ స్పందిస్తూ త్వరలోనే ప్రహరీ గోడ నిర్మించి స్ట్రీట్ లైట్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో స్థానికులు వెంకట్ రాములు, విజయ రెడ్డి, ఎల్లయ్య, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని గెలిపిస్తే వనరుల దోపిడీ

ప్రచారంలో సిపిఎం నేత బృందాకారత్

రాంచి,నవంబర్16తెలుగు వెలుగు:

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. సిపిఎం అభ్యర్థి లఖన్ లాల్ మండల్‌కు మద్దతుగా జమ్తాడ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బృందాకరత్ ప్రసంగించారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో నిత్య వనరులను కాపాడుతూ వస్తున్న సిపిఎంను గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని బృందాకరత్ అన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు,కాలనీ సభ్యులు,సంఘ సభ్యులు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని,మౌలిక వసతులు కల్పించాలని కోరారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు..

ఆల్విన్ కాలనీ డివిజన్లో 3 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన

కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, కోటి రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరికారణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ప్రహరిగోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు కూడా మొదలుపెడతారని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, భాస్కర్, మల్లేష్, యాదగిరి, అగ్రవాసు, ఫారూఖ్, ఖలీమ్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, బాబు నాయక్, నాగరాజు, సాయి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో మకర మండల దీక్ష లను ప్రారంభించిన అరుణ్ గురుస్వామి...

ఆలయ ప్రాంగణంలో శనివారం నుండి డిసెంబర్ 31 వరకు జరిగే అన్న ప్రసాద భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి గురుస్వామి...

తెలుగు వెలుగు ప్రతినిధి



హరిహర సుతుడు, శబరిమల వాసుడు, శ్రీశ్రీశ్రీ అయ్యన్ అయ్యప్ప దేవా స్వామి వారి పవిత్ర మకర మండల దీక్ష నెల ఈ సంవత్సరం 2024 శనివారం నవంబర్ 16 అనగా శనివారం నుండి ప్రారంభమైన సందర్భంగా కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో మండల దీక్ష పూజలు అరుణ్ గురు స్వామిచే ఘనంగా ప్రారంభించారు. అయ్యప్ప పరమ భక్తుడు కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, అరుణ్ గురు స్వామిచే అయ్యప్ప మాల ధారణ చేసుకుని భక్తిశ్రద్ధలతో నియమాల తోరణాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మకర మండల దీక్ష ప్రారంభమైన సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులందరినీ కోరుకునేది ఏమిటంటే అందరూ కూడ ఈ దీక్షను మనకు కలిగినంతలో స్వామి వారి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని నియమాలతో 41 రోజులు దీక్షను పాటించి శ్రీ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అలాగే నేటినుంచి అయ్యప్ప స్వాములు అందరికి సౌలభ్యం కోసం కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద (బిక్ష) కార్యక్రమం ప్రారంభమై వచ్చే నెల డిసెంబర్ 31'వ తేదీ వరకు కొనసాగుతుందని తెలియజేశారు. అలాగే అయ్యప్ప స్వామి ఆలయానికి విచ్చేసినటువంటి స్వాములకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.

భరత్ నగర్ కాలనీ శ్రీ సాయి అయ్యప్ప దేవాలయంలో మండల పూజలను ప్రారంభించిన

మాజీ కార్పొరేటర్ తోము శ్రవణ్ కుమార్ ...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ కాలనీ శ్రీ సాయి అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మండల పూజలను మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొనీ ప్రారంభించారు. మధ్యాహ్నం అయ్యప్ప స్వాముల (అన్న సమారాధన) భిక్షలో పాల్గొనీ స్వాములకు సేవ చేశారు. డిసెంబర్ 29వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం గణపతి హోమం, అభిషేకం, మధ్యాహ్నం (అన్న సమారాధన) బిక్ష సాయంత్రం పడిపూజ, భజన, అల్పాహారం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు నరేందర్, సత్తయ్య, రామకృష్ణ, రాధాకృష్ణ, సప్పిడి వెంకటేష్, బాలు, సప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు....

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శనివారం నాడు క్యాంపు కార్యాలయములో యం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. కూకట్ పల్లి నియోజక వర్గం అల్లాపూర్ డివిజన్ కు చెందిన టి సుదర్శన్ బాబు కి సి. యం. రిలీఫ్ ఫండ్ ద్వారా మూడు లక్షల 50 వేల రూపాయలు మంజూరు కాగా చెక్కును బాధితునికి ఎమ్మెల్యే కృష్ణారావు అందచేశారు.

ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత:

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్..

ఆపదలను తీర్చే దైవం హరిహర సుతుడు అయ్యప్ప :

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత పొందుతారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.శనివారం సాయంత్రం గాజులరామారం డివిజన్,కైసర్ నగర్ లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు చేకూరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశ శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి,సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్,నాయకులు వహీద్,లింగం,జునాయిద్,సయ్యద్ ఆసిఫ్,ప్రసాద్,ఎర్వ సాయి కిరణ్,కార్యక్రమ నిర్వాహకులు మద్దెల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు..

అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 26వ వార్డు కెవియర్ వ్యాలిలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉంటుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మునిసిపల్ ప్రధాన కార్యదర్శి కొల్తూర్ మల్లేశ్ ముదిరాజ్,నాయకులు భిక్షపతి,శ్రీశైలం,అయ్యప్ప స్వాములు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



సమగ్ర కుటుంబ సర్వే పై కాంగ్రెస్ నేతలు అధికారులతో చర్చ...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే పై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం పార్టీ నాయకులతోను ఆటు అధికారులతోనూ చర్చించారు. ముందుగా బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులతో సమగ్ర సర్వేపై విపులంగా చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం కావడంతో సమగ్రసర్వే విజయవంతం కావడానికి పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలను ఆయన నాయకులకు కార్యకర్తలకు వివరించారు. సర్వేను విజయవంతం చేయడానికి అవసరమైన సందర్భంలో పార్టీ కార్యకర్తలు అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు మేరకు గడువు లోపల అధికారులు పూర్తిచేసేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం కులగణనపై సర్వే నిర్వహిస్తున్న అధికారులతో బాలానగర్లోని వార్డు కార్యాలయంలో రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వే కోసం ఇంటింటికి వెళ్ళినప్పుడు అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్కడ పడుతున్న సమయం, ప్రజల నుంచి ఎలాంటి సహకారం అందుతుంది అన్నదానిపై అధికారులతో రమేష్ చర్చించారు. ప్రజల నుంచి సరైన స్పందన ఉంటుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వేపై ప్రజల్లో అవగాహన కోసం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

లింకు రోడ్ల నిర్మాణంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నియంత్రణతో పాటు రద్దీని తగ్గించవచ్చు :

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

తెలుగు వెలుగు ప్రతినిధి

హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్డిసిఎల్) లింక్ రోడ్ల నిర్మాణంలో భాగంగా 29 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఫాక్స్ సాగర్ – రాంరెడ్డి నగర్ ఇండస్ట్రియల్ ఏరియా లింక్ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హెచ్ఆర్డీసీఎల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ లింకు రోడ్ల నిర్మాణంతో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు సమీప ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి.ఈ లింకు రోడ్ల పనులలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి,సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్,స్థానిక నాయకులు ఇస్మాయిల్,హెచ్ఆర్డిసిఎల్ సీఈ శ్రీనివాస్,ఈఈ విజయ్ కుమార్,మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి,న్యాక్ ఇంజనీర్ జయశ్రీ , విజయ్ కుమార్,విట్టలయ్య, హెచ్ఆర్డిసిఎల్ అధికారులు జెరేమయ్య,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

27 న భగత్ సింగ్ మేనల్లుడు పర్యటనను విజయవంతం వెయ్యాలి:

సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి.యూసఫ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

ఈ నెల 27న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జగద్గిరిగుట్ట,గాజులరామారం ప్రాంతాలలో జరగబోయే భగత్ సింగ్ మేనల్లుడి పర్యటన విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ.యూసుఫ్ పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి,జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో సిపిఐ,అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) శ్రేణులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భగత్ సింగ్ పేరు వింటేనే యువకుల రక్తం ఉరకలు ఎక్కేదని,కానీ నేడు ప్రపంచికరణ,సినిమాలో హీరో అంటే నలుగురిని తన్ని,ఒక అందమైన అమ్మాయి కోసం ఎదురు తిరిగి పెండ్లి చేసుకునే వాడిని హీరో గా పరిచయం చేస్తూ ప్రజలకు అసలు హీరో లను పరిచయం చేయకుండా పక్కదోవ పడుతున్నారని వ్యాఖ్యానించారు.అందువల్ల నేడు విద్యార్థులకు,యువకులకు భగత్ సింగ్ చరిత్ర దూరం అయిందన్నారు.భగత్ సింగ్ చరిత్ర నేటి తరానికి,అందరికి తెలియచేసి అసలైన హీరో భగత్ సింగ్ అని చెప్పడానికి అఖిల భారత యువజన,విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన,వ్యక్తృత్వ,పాటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అందులో భాగంగానే నేడు భగత్ సింగ్ పుట్టిన కుటుంబంలో పుట్టి ఆయన వారసత్వాన్ని,లక్ష్యాలను ప్రజలకు తెలియచేస్తున్న వారి మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ మన ప్రాంతానికి వస్తున్నారని అందరూ పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చెయ్యాల్సిందిగా కోరారు.భగత్ సింగ్ బ్రిటిష్ వారు(తెల్ల దొరలు)క్షమాభిక్ష అడిగితే క్షమాభిక్ష రద్దు చేసే అవకాశం ఉన్నప్పటికి తన ఉద్దేశ్యం భారతదేశానికి స్వాతంత్రం కావాలి కానీ భగత్ సింగ్ ప్రాణాలు కాపాడుకోవడానికి కాదని క్షమాభిక్ష అడగకుండా ఉరి తాడును ముద్దాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ – సామ్రాజ్యవాదం నశించాలి అని నినాదాలిస్తూ మరణాన్ని ధైర్యంగా ఆహ్వానించారని గుర్తు చేశారు.అలాంటి వారి చరిత్ర తెలుసుకొని ప్రజలు దేశ భక్తి స్ఫూర్తిని పొంది,ధైర్యం తెచ్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్క సంస్థ ఇలాంటి చరిత్రను ప్రచారం చెయ్యాలని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బాబు,రాంరెడ్డి,సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్,సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య,కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావు,నర్సయ్య,రాములు,వంగాల శ్రీనివాస్,సహదేవ్ రెడ్డి,యువజన నాయకులు యాగంటి,సిపిఐ నాయకులు ఇమామ్, జానకిరామ్, నర్సింహా, సోమయ్య తదితరులు పాల్గొన్నారు..

రాందేవ్ ఆసుపత్రిలో సర్వైకల్ క్యాన్సర్ ఎలిమినేషన్ డే 4వ వార్షికోత్సవ వేడుకలు...

తెలుగు వెలుగు ప్రతినిధి

సర్వైకల్ క్యాన్సర్ ఎలిమినేషన్ డే 4వ వార్షికోత్సవాన్ని శనివారం రాందేవ్ రావు హాస్పిటల్ కూకట్పల్లి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఛాయాదేవి (అబ్స్ట్రిక్అండ్ గైనకాలజీ హెచ్ ఓ డి), డాక్టర్ భవాని దివ్య(పీడియాట్రిక్స్ హెచ్ ఓ డి) డాక్టర్ మంజుల (కన్సల్టెంట్ గైనకాలజిస్ట్) అర్చనా మోరే, డాక్టర్ ఎన్. యోబు సీఈవో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వారం వద్ద వచ్చే క్యాన్సర్ని క్యాన్సర్ సర్విక్స్ అంటారనీ 80% కంటే ఎక్కువ హెచ్ పి వి ఇన్ఫెక్షన్ వలన కలుగుతాయని, ఆడవారిలో వచ్చే క్యాన్సర్లో 17% కంటే ఎక్కువగా ఈ గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ అనేది వస్తుందని, ప్రతి 50 మంది మహిళలలో ఒకరికి ఇది వారి జీవితకాలంలో సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మన భారతదేశంలో ప్రతి 8 నిమిషములకు ఒక స్త్రీ ఈ వ్యాధికి బలి అవుతుందని తెలిపారు. దాదాపు 200 మందికి పైగా ప్రతిరోజు ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్స్ లో మూడులో ఒక వంతు మన భారతదేశంలో నమోదవుతున్నాయని తెలిపారు. ఈ వ్యాధిని నిర్మూలించడానికి డబ్ల్యూ హెచ్ ఓ- ఎఫ్ ఓ జి ఎఫ్ ఐ (గైనకాలజిస్ట్ అసోసియేషన్) వారు సర్వైకల్ క్యాన్సర్ ఎలిమినేషన్ ప్రోగ్రాంను 17 /11/ 2020లో ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిని 90 -70 -90 ప్రోగ్రాం అంటారనీ 90% మంది 9 నుంచి 14 సంవత్సరముల లోపు బాలికలకు ఈ వ్యాక్సినేషన్ ఇప్పించడం, 70 శాతం మంది మహిళలు క్యాన్సర్ సర్వీస్ స్క్రీనింగ్ పాప్ స్మీర్ హెచ్ పి వి చేయించుకోవడం ,మరియు 90% మంది స్క్రీనింగ్ ద్వారా బయటపడ్డ మహిళలకు సులువుగా ట్రీట్మెంట్ ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రాందేవ్ రావ్ హాస్పటల్ నందు తొమ్మిది నుంచి 14 సంవత్సరముల లోపు వయసు కలిగిన బాలికలకు వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గత సంవత్సర కాలం నుండి ఇప్పటివరకు 1500 పైగా ఫ్రీ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది ఇది కాకుండా 30 నుంచి 65 సంవత్సరముల మహిళలకు స్క్రీనింగ్ చేయడం జరుగుతుందనీ ఇప్పటివరకు 200 మంది పైగా మహిళలకు స్క్రీనింగ్ ప్రారంభించడం జరిగిందని, అవసరమైన వారికి కాల్పోస్కోపీ ద్వారా

బయాప్సీ తీయడం జరుగుతుందనీ తెలియజేశారు. దీనితోపాటు థర్మో అబ్లేషన్ లాంటి ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.డాక్టర్ భవాని దివ్య మాట్లాడుతూ 0.5 ఎంఎల్ వాక్సిన్ తీసుకోవడం వలన జీవితమంతా సర్వైకల్ క్యాన్సర్ నివారించవచ్చునని వివరించారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ కాల్ పోస్కోపి టెస్టింగ్ గురించి మరియు మామోగ్రామ్ గురించి వివరించారు. అర్చన మోరే మాట్లాడుతూ 9 నుంచి 14 సంవత్సరముల లోపు ఆడపిల్లలు అందరూ కూడా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. వాళ్ల కుటుంబాలకు కూడా అవగాహన కల్పించాలని వివరించారు. డాక్టర్ యోబు మాట్లాడుతూ ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ వాక్సిన్ తీసుకొని క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలని, రాందేవ్ రావ్ హాస్పటల్ పెద్ద ఎత్తున సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని వివరించారు. డిసెంబర్ 10వ తేదీన 250 మంది పిల్లలకు ఫ్రీ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రివెన్షన్ ,ఎర్లీ డిటెక్షన్ ,ఎర్లీ ట్రీట్మెంట్ ద్వారా సమాజం నుంచి సర్వైకల్ క్యాన్సర్ని పూర్తిగా నిర్మూలించడం మా యొక్క ముఖ్య ఉద్దేశం అని ఈ సందర్భంగా డాక్టర్ యోబు తెలిపారు.

ప్రతి ఒక్కరూ 10 కాలువలు, గట్లపై ఈత, తాటి వనాలు నాటాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ

సిద్ధిపేట, నవంబర్ 16 తెలుగు వెలుగు:

ప్రతి ఒక్కరూ 10 మొక్కలు ప్రభుత్వ స్థలాల్లో , కాలువల్లో గట్లపైన తాటి , ఈత వనాలను నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కల్లు గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...తాటి చెట్టు నుంచి పడి గీతా కార్మికులు చనిపోతున్నారని ఈ కాటమయ్య కిట్, ప్రమాదం నుంచి ప్రాణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. స్వయంగా సీఎం రేవంత్ అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎలా పని చేస్తుందో ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వంతో పాటు శాసనసభ్యుల నిధులు , పార్లమెంటు సభ్యుల నిధులు కూడా వెచ్చించి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. వృత్తిలో ఉన్న వారికి రక్షించుకోవడంతో పాటు భవిష్యత్‌లో పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారు ఉన్నత శిఖరాలు పొందేలా కష్టపడాలని సూచించారు.తాటి చెట్లు ఎత్తు తక్కువ ఉండేలా కూడా శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. స్థలం ఉంటే బోర్లు వేసి చెట్లను నాటి కాపాడుకోవాలని అన్నారు. బోర్ వేసే ప్రతిపాదన ఇవ్వండి వెంటనే వేయిస్తామని తెలిపారు.ఎక్స్‌గ్రేషియా పాత బకాయిలు విడుదలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

టీవీకేకు కోటికి పైగా దాటిన సభ్యత్వాలు

చెన్నైనవంబర్ 16 తెలుగు వెలుగు:

విక్రవాండిలో తమిళగ వెట్రి కళగం(టీవీకే) తొలి మహానాడు విజయవంతంగా ముగిసి నెల రోజులు కూడా పూర్తి కాకముందే ఆ పార్టీలో సభ్యత్వం ఊపందుకుంది. నిర్వాహకుల అంచనాలను పటాపంచలు చేస్తూ సభ్యత్వం కోటికి చేరుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారిస్తూ టీవీకే నేత విజయ్ తొలిమహానాడును విక్రవాండిలో నిర్వహించి పార్టీ సిద్ధాంతాలను ప్రకటించారు. అక్టోబరు 27న మహానాడు జరిగే సమయానికి ఆ పార్టీలో సుమారు 75 లక్షలకు పైగా సభ్యత్వాలున్నాయి. మహానాడు ఏర్పాట్ల కారణంగా సభ్యత్వ నమోదును కొన్ని రోజులపాటు ఆపారు. మహానాడు ముగిసిన కొద్ది రోజుల తర్వాత మళ్ళీ ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించగా ఆ పార్టీ నేతలు కూడా ఊహించని విధంగా లక్షల సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఒకే సమయంలో లక్షలాది మంది ఆన్‌లైన్‌లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయడంతో పార్టీ యాప్ సర్వర్ స్తంభించింది. ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సర్వర్ చక్కదిద్దటంతో మళ్ళీ సభ్యత్వ ముమ్మర కార్యక్రమం ఊపందుకుంది. ఈ విషయమై పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటన చేస్తారని తెలుస్తోంది.

బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు

కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన

హైదరాబాద్, నవంబర్ 16 తెలుగు వెలుగు:

మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

పదకొండు నెలల్లో మెరుగైన పాలన

కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్, నవంబర్ 16తెలుగు వెలుగు:

గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు.ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.



గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు,బండి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు..

ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు గొప్పవరం: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి నుండి (సీఎంర్ఫ్) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.125,126,131 డివిజన్ల కు చెందిన వాసులు మల రావు,కర్రీ సత్యనారాయణ,వీణ,లక్ష్మమ్మ గార్లకు రూ 60,000/- (ఆరవై వేల రూపాయలు) సియంఆర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి,బోయిని వెంకటేష్ ,డివిజన్ అధ్యక్షులు లాయక్,గణేష్,నాయకులు జీవన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,బుచ్చి రెడ్డి,వేణు గౌడ్,గఫ్ఫార్,మధుసూదన్ రెడ్డి,అజయ్,అరుణ్,ప్రశాంత్ రెడ్డి,శ్యామల,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు..

కూకట్పల్లి శివాలయంలో అయ్యప్ప స్వాములకు శనివారం నుండి భిక్ష కార్యక్రమం...

ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి పాత గ్రామం శివాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద (బిక్ష) కార్యక్రమాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములందరికీ శనివారం నుండి 41 రోజులపాటు అన్నప్రసాద బిక్ష కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిన్న తులసి, ఆలే కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

దేవి హెూమ్స్ అపార్ట్మెంట్స్ చండి హెూమంలో పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని దేవి హెూమ్స్ అపార్ట్మెంట్స్ శ్రీ కార్యసిద్ధి గణపతి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలు చేసి చండి హెూమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఎల్లప్పుడు ఉండాలని అ మహాగణపతిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోటపాటి మురళి,మధు,రాజ్ కుమార్,ఎన్.ఎం.సి ప్రధాన కార్యదర్శి కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోయిని వెంకటేష్, రామ్,పాండు,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

మండల పూజ కోసం తెరుచుకున్న శబరిమల ఆలయం

పాతానమిట్టె, నవంబర్ 16 తెలుగు వెలుగు:

శబరిమల అయ్యప్పకు చెందిన మండల పూజా సీజన్ ప్రారంభమైంది. ఇవాళ అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి ఆలయ ద్వారాలను తెరిచారు. తలుపులు తీయగానే.. శరణం అయ్యప్ప అంటూ శబరిమల ఊగిపోయింది. శుక్రవారం నుంచే సన్నిధానంకు భక్తుల రాక మొదలైంది. వర్చువల్ క్యూ విధానం ద్వారా శనివారం 70 వేల మంది భక్తులు బుకింగ్ చేసుకున్నారు. స్పాట్ బుకింగ్‌ల ద్వారా మరో 10 వేల మంది బుక్ చేసుకునే అవకాశం ఉన్నది. అయ్యప్ప స్వామి ఆలయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు మూసివేయనున్నారు. ఆ తర్వాత రాత్రి 11 గంటల వరకు దర్శనం ఉంటుంది. ప్రతి రోజు నెయ్యి అభిషేకం తెల్లవారుజామున 3.30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. ఉదయం 7.30 నిమిషాలకు ఉషా పూజ ఉంటుంది. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఉచ్చ పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నిమిషాలకు దీపారాధాన ఉంటుంది. రాత్రి 9.30 నిమిషాలకు అతజాపూజ నిర్వహిస్తారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో దర్శన సమయాన్ని రోజుకు 18 గంటలకు పెంచారు. మండల పూజ సీజన్ సందర్భంగా తొలి రెండు వారాల పాటు వర్చువల్ క్యూ బుకింగ్ ఫుల్ అయ్యింది. 14 రోజుల వరకు బుకింగ్ ఖాళీ లేదు. నవంబర్ 30వ తేదీ కోసం ఆరు వేల స్లాట్లు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. ప్రతి రోజు వర్చువల్ క్యూ బుకింగ్ ద్వారా 70 వేల మంది దర్శనం చేసుకోనున్నారు. పంపా, ఎరుమేలి, సాత్రం వద్ద స్పాట్ బుకింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పంపా స్పాట్ బుకింగ్ సెంటర్ వద్ద భారీగా జనం ఉన్నట్లు తెలుస్తోంది.

ఘోరంగా మోసపోయిన హీరోయిన్ తండ్రి

ఉన్నత పదవి ఇస్తామని చెప్పి రూ. 25లక్షలు వసూలు

పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

హైదరాబాద్, నవంబర్ 16 తెలుగు వెలుగు:

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ తండ్రి జగదీష్ సింగ్ పటానీ మోసానికి గురయ్యారు. ఐదుగురు వ్యక్తులు కలిసి రూ. 25 లక్షల వరకు మోసం చేశారు. ప్రభుత్వ కమీషన్‌లో ఉన్నత పదవి ఇప్పిస్తానని దుండగులు దిశా తండ్రికి హామీ ఇచ్చి చీట్ చేశారు. రిటైర్డ్ డిప్యూటీ ఎస్పీ అయిన దిశా పటానీ తండ్రి జగదీష్ సింగ్ పటానీకి ప్రభుత్వ కమిషన్‌లో ఉన్నత పదవి ఇస్తామని హామీ ఇచ్చి రూ. 25 లక్షల మేరకు మోసం చేశారని బరేలీ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ ఘటనపై శుక్రవారం సాయంత్రం బరేలీ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటన నేపథ్యంలో జగదీష్ పటానీ బరేలీ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఐదుగురిపై ఫిర్యాదు చేశారు. ఇందులో శివేంద్ర ప్రతాప్ సింగ్, దివాకర్ గార్గ్, జునా అఖారాకు చెందిన ఆచార్య జైప్రకాష్, ప్రీతి గార్గ్ సహా మరో వ్యక్తి ఉన్నారు. ఈ కేసును మోసం, దోపిడీ కింద నమోదు చేశారు. ఈ విషయమై కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఇంఛార్జీ మాట్లాడుతూ విచారణ జరుపుతున్నామని, నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. దిశా తండ్రి జగదీష్ ప్రస్తుతం రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఉన్నారు. ప్రభుత్వ కమిషన్‌లో ఉన్నత పదవి ఇస్తామని హామీ ఇచ్చిన శివేంద్ర ప్రతాప్ గురించి దిశా తండ్రి పోలీసులకు సమాచారం అందించారు. ఆయనను దివాకర్ గార్గ్, ఆచార్య జైప్రకాష్‌లకు పరిచయం చేశాడు. ఈ వ్యక్తులు తమకు చాలా మంచి రాజకీయ సంబంధాలు ఉన్నాయని, ఈ విధంగా దిశా తండ్రికి ప్రభుత్వ కమిషన్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ వంటి కీలక పదవుల్లో నియమించడంలో సహాయపడతామని ఆరోపించారు. ఆ క్రమంలో శివేంద్రతోపాటు ఇతర వ్యక్తులు తనను రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని జగదీష్ ఆరోపించారు. అందులో రూ. 5 లక్షల నగదు, రూ. 20 లక్షలను మూడు వేర్వేరు బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని కోరినట్లు జగదీష్ ఫిర్యాదులో తెలిపారు. వారి రాజకీయ సంబంధాలు నిజమని నిరూపించేందుకు నిందితులు హిమాన్షు అనే వ్యక్తిని పరిచయం చేశారని, తనను తాను స్పెషల్ డ్యూటీ అధికారిగా అభివర్ణించుకున్నారని జగదీష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రమంలో మూడు నెలలుగా ఎలాంటి మార్పు లేకపోవడంతో జగదీష్ మళ్లీ డబ్బులు అడగడంతో నిందితులు బెదిరించడంతో పాటు అతనితో అసభ్యంగా ప్రవర్తించారని పోలీసు అధికారులు తెలిపారు.



శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్, నవంబర్ 16 తెలుగు వెలుగు:

శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నఖిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళుతున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు

ఇలాంటి ఘటనలు సహించబోమన్న ఛైర్మన్

హైదరాబాద్,నవంబర్16తెలుగు వెలుగు:

సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు దాడికి పాల్పడ్డారని కమిషన్‌కు వివరించారు. రైతులు దాడులు చేశారనే కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి బూతులు తిట్టారని.. వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములు లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ సీఎం అయితే మాకు లాభం జరుగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు. ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని.. ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. 'కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టడమేంటని అన్నారు. లగచర్లలో నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు

దాడులు చేశారన్న నెపంతో మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు. వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు.ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

16 డ్రోన్లు స్వాధీనం

చండీఘడ్, నవంబర్ 16 తెలుగు వెలుగు:

పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద సుమారు 16 డ్రోన్లను బోర్డర్ సెక్యూర్టీ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గడిచిన వారం రోజుల నుంచి ఆ డ్రోన్లను సీజ్ చేశారు. దీనికి తోడు 16 కిలోల మత్తుపదార్థాలను కూడా బీఎస్ఎఫ్ దళాలు పట్టుకున్నాయి. ఆ స్మగ్లింగ్ కేసులో ఇద్దర్ని అరెస్టు చేశారు. నవంబర్ 9 నుంచి 15వ తేదీ వరకు 16 డ్రోన్లను కూల్చివేసినట్లు అధికారులు చెప్పారు. గతంలో ఓ వారంలో అత్యధికంగా 10 డ్రోన్లను సీజ్ చేసేవాళ్లమని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య పెరిగినట్లు బీఎస్ఎఫ్ అధికారి తెలిపారు. అమృత్‌సర్, తార్న్ తరన్, గురుదాస్‌పూర్ సెక్టార్లలో ఆ డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 216 డ్రోన్లను రికవరీ చేశారు. అయితే 2023లో మొత్తం 107 డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ భూభాగం నుంచి ఎగురుతున్న ఆ డ్రోన్లతో నార్కోటిక్ పదార్థాలు, ఆయుధాలు, నకిలీ కరెన్సీ సరఫరా చేస్తున్నారు.

కశ్మీర్‌లో కురుస్తున్న మంచు

శ్రీనగర్,నవంబర్ 16 తెలుగు వెలుగు:

జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తున్నది. కుప్వారా జిల్లాలోని మాచిల్ సెక్టార్‌లో, బందిపొరా జిల్లా లోని అప్పర్ రీచెస్‌లో, గురెజ్, తులైల్, కంజల్వాన్‌లలోని సరిహద్దు ఏరియాల్లో భారీగా మంచు కురుస్తున్నది. దాంతో కశ్మీర్ అందాలు మరింత రెట్టింపయ్యాయి. లోయలు, కొండలపైన తెల్లటి మంచు కురుస్తున్నది. చల్లని మంచు తెంపరులు కురుస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. బందిపొరా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తెల్లటి మంచు దుప్పటి కప్పుకోవడంతో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి. కశ్మీర్ అందాలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి అరుదైన రికార్డు

అత్యధిక కేసులు పరిష్కరించిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్

త్రిపుర, నవంబర్ 16తెలుగు వెలుగు:

త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్‌కు అరుదైన రికార్డు దక్కింది.. న్యాయమూర్తిగా అత్యధిక కేసులు పరిష్కరించి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ రికార్డ్ సృష్టించారు.. ఈ క్రమంలో.. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు.. మరోవైపు.. జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కింది.2017 నుంచి ఇప్పటివరకు 92 వేల కేసులు పరిష్కరించారు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్.. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్.. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు.. ఈ సందర్భంగా తన బెంచ్‌లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్ గౌడ్ తెలిపారు.

అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోంది

అర్ష్ దల్లా అరెస్టుపై భారత అధికారులతో చర్చిస్తున్నాం

కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 16తెలుగు వెలుగు:

భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించిన ఖలిస్థానీ వేర్పాటువాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష్ దల్లా ను కెనడా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడిని తమకు అప్పగించాలని ఇటీవల కెనడాను భారత్ కోరింది. ఈ విషయంపై కెనడా విదేశాంగ శాఖ మంత్రి మెలానీ జోలీ స్పందిస్తూ అతడిని అప్పగించే విషయంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం పెరూలోని లిమాలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వార్షిక మంత్రివర్గ సమావేశంలో మెలానీ జోలీ మాట్లాడుతూ ప్రస్తుతం అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోందని..కాబట్టి ఆ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని అన్నారు. అతడికి సంబంధించి ఏవైనా విచారణలు చేయాల్సి ఉంటే భారత దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతామని తెలిపారు.అక్టోబరు 27, 28న మిల్టన్ పట్టణంలో కాల్పులు జరిపిన ఘటనలో సింగ్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు అతడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన దల్లాపై భారత్‌లో హత్య, వేధింపులు, అపహరణ సహా పలు కేసులు ఉన్నాయి. గతేడాది జనవరిలో భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పెద్ద మొత్తంలో డ్రగ్స్, ఆయుధాల స్మగ్లింగ్‌లో ఇతడి పాత్ర ఉందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ కూడా తెలిపింది. దల్లాకు సంబంధించిన పలుకేసులను జాతీయ విచారణ సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది, గుర్తు తెలియని వారి కాల్పుల్లో హతమైన నిజ్జర్‌కు దల్లా సన్నిహితుడు.

రోడ్డు పక్కన సూట్‌కేస్‌లో మహిళ మృతదేహం

ఉత్తర్ ప్రదేశ్‌లో మహిళ దారుణ హత్య

హాపూర్, నవంబర్ 16తెలుగు వెలుగు:

ఉత్తర్ ప్రదేశ్‌లో ఓ మహిళ దారుణ హత్యకు గురైనట్లు తెలుస్తోంది. హాపూర్ జిల్లాలో ఢిల్లీ-లక్నో హైవేపై ఈ రోజు ఎర్రటి సూట్‌కేస్ కనిపించింది. అనుమానం రావడంతో సూట్‌కేస్ ఓపెన్ చేసి చూడగా అందులో మహిళ డెడ్‌బాడీ ఉంది. ముందుగా ఈ సూట్‌కేస్‌ని రోడ్డుపై ప్రయాణికులు గమనించినట్లు పోలీసులు తెలిపారు.మహిళ శరీరం మొత్తం రక్తపు మరకలు ఉన్నాయి. గాయాలతో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వయసు 25 -30 మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ప్రాథమిక నివేదిక అందిన వెంటనే ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆధారాల కోసం అన్ని వివరాలను సేకరించారు. సూట్‌కేస్‌లో యువతి మృతదేహంతో పాటు మరికొన్ని వస్తువులు కూడా దొరికాయి. ఏఎస్‌పీ వినీత్ భట్నాగర్ మాట్లాడుతూ.. మహిళ గాయాలను బట్టి చూస్తే సుమారు ఒక రోజు ముందు మరణించి ఉండొచ్చని తెలుస్తోందని చెప్పారు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. మహిళ హత్యకు దారి తీసిన పరిస్థితులను నిర్ధారించడానికి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690